



# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 9 | ఆగస్ట్, 2022 | పుటలు 20


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-8 | ఆలంబన క్షేత్రం |
| 9-10 | ఆంధ్ర ప్రదేశ్ |
| 10 | తెలంగాణ |
| 11-12 | ఛత్తీస్ గఢ్ |
| 12 | తమిళనాడు |
| 12-13 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 14 | కలం స్నేహితులు |
| 15 | వివాహ వేదిక |
| 16 | సౌందర్యమస్తు |
| 17 | ప్రతిభాస్థలి |
| 18 | భువన కరణం |
| 19 | మన సంపదలు |
| 20 | ఐక్యవేదిక విశేషాలు |


## వచ్చే ఎన్నికల లో శిష్టకరణాల పాత్ర

వచ్చే ఎన్నికల్లో శిష్టకరణ ప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నుంచి ప్రత్యక్ష ఎన్నికలలో పోటీలు చేసేల ప్రణాళికలు వేసుకుంటే రానున్న రాజకీయ భవిష్యత్ మనకీ కావాలి.... ఇది ప్రోత్సాహక ప్రేరణ మాత్రమే... అధికార, ప్రతిపక్ష అగ్ర నాయకులుతో మంతనాలు, ఇప్పటి నుంచే అభిమానుల వత్తిడి! భవిష్యత్ కార్యాచరణ పై మన వాళ్ళు నిర్ణయం. వంటి అంశాలు పై దృష్టి సారించి కీలక నిర్ణయాలు తీసుకోవాలి. వచ్చే శాసన సభ, పార్ల మెంట్ ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి శిష్టకరణాలను దించాలని వివిధ రాజకీయ పార్టీలు పావులు కదపాలి అనే రీతిగా వ్యవహారించాలా? అంటే అవుననే సమాధానం కావాలి. వందేళ్ల మన చరిత్ర, ఓటు బ్యాంక్ ను క్యాష్ చేసు కోవడానికి వివిధ రాజకీయ పార్టీలు ప్రయత్నంచేస్తుంటే, తిరిగి మన వైభవం దక్కించుకునేలా, మనం ముందుకు పోవాలి...శిష్టకరణ ప్రజల్లో ఉన్న రాజకీయవ్యతిరేకతను... మనకెందుకు రాజకీయాలు... అంటూ నే (వివిధ రాజకీయపార్టీలు గురించి విస్తృత చర్చలు, (వీళ్ళనే పడకకుర్చీ మేధావులు అంటారు) ఒంటి అంశాలు తగ్గించి మనకి తగు ప్రాధాన్యత కావాలి అంటూ గట్టి సాంకేతాలు అందేలా రాజకీయాలలో ముందుకు వచ్చే వాళ్ళని తోడ్పాటు అందివ్వాలి. ఇటీవల పరిణామాలు చూస్తుంటే నిజమనే సంకేతాలు కనబడుతున్నాయి. మరో వైపు మన వాళ్ళలో కూడా రాజకీయ అధికారం చేజిక్కించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తూన్నారు. ఇది శుభసంకేతం కూడ. తమపార్టీ వైపు మనల్ని మరల్చు కోవడానికి వివిధ పార్టీలు a చెప్పాలి... మన స్థాయి మారుతుందనే చెప్పాలి. ఇదే స్పీడ్తో రానున్న శాసన సభ, లోక్ సభ ఎన్నికలకు... ముందుకు వచ్చే మన వాళ్ళకు మేమున్నాం అనే భరోసా ఇవ్వాలి నామినేటేడ్ పదవులు ఇచ్చి ప్రత్యర్థుల ఎత్తులను వివిధ పార్టీల అగ్ర నాయకత్వం చిత్తుచేసి మరింత అక్కున చేర్చు కోవాలి. ఈ వత్తిడిలో శిష్టకరణాలు ఎటు వైపు మొగ్గుతారు? ఇప్పటి వరకు తటస్ట వైఖరి తో ఉన్నవారు ఎటువైపు అనే రీతిగ మన సత్తా చాటాలి. సామాజిక వర్గం అనే బలమైన ముద్రపడాలి. ప్రతీ ఒక్కరిలో మనం మైనారిటీలం, మనకి ఓటు బ్యాంక్ లేదు అనే నిరాశ నిస్పృహ విడనాడాలి. ఒకే దగ్గర కాకపోయినా ఓవరల్గా ఒక పార్టీకి సరిపడే ఓటు బ్యాంకు మనది మన అంతరంగ వేదన మాకు రాజకీయ న్యాయం కావాలి. ఈ సంకేతాలు రాజకీయ పార్టీలకు అందేలా మన రాజకీయ నాయకులు తెలియజేయాలి. ముమ్మరంగా చర్చలు జరుపుతున్న పార్టీలు అదే సమయంలోమనం కూడ జాతీయ, ప్రాంతీయ పార్టీల పెద్దలతో టచ్ లో ఉండి ఇక అధికారం, మాకు కావాలి ఇది మా బలం అని నిరూపించి సాధించ గలిగినప్పుడు, అక్కడ నుండి వెనుతిరిగి చూడక్కరలేకుండా పేద, మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, విద్యార్థులు, కళాకారులు... ఇలా ఎంతోమందికి చేయూత నిచ్చి ఆదు కోవచ్చు. ఇతర కులపార్టీ నాయకులు వద్దకు పోయి మావాళ్ళకిది కావాలి మీకు అది చేస్తాం అనే రీతిగా సాదించగలుగుతాం. అందరు చేస్తున్నదదే... ఒక స్థానమే మనదైతే... అక్కడ మొదలు వెనుతిరగక వారసులు పుట్టుకొస్తునే వుంటారు. ఇది నిజం ఎందుకంటే మనం శిష్ట కరణాలమి కదా! రాజకీయంగా ఎదిగితే సామాజికంగా, ఆర్థికంగా ముందుకు పోయి మన జాతి అభివృద్ధి బాటలో సాగుతుంది అనుటలో అతిశయోక్తి లేదు.

జై శిష్ట కరణం... జై జై శిష్టకరణం!

*- హరిబాబు బలివాడ*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## ఘనముగా ఏకగ్రీవ నూతన అధ్యక్షుని ఎన్నిక



10.07.2022న వైజాగ్ గోపాలపట్నంలోని కుమారి కళ్యాణ మండపంలో జరిగిన ఎన్నికలలో అఖిల భారత శిష్టకరణ సంఘం నూతన అధ్యక్షునిగా శ్రీ డబ్బిరు వెంకట కృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శ్రీ ఎ.వి. నాగార్జున పట్నాయక్, అసోషియేషన్ జనరల్ సెక్రటరీ ఎన్నికల నోటిఫికేషన్ అధ్యక్ష పదవికి కోసం చాలా ముందుగానే అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని పిలిచారు. శ్రీ ఎస్.వి. రమణ మూర్తి పట్నాయక్ మరణంతో ఆ స్థానం ఖాళీ అయింది.



జ్యోతి ప్రజ్వలన చేసి మహానేతల దివంగత శ్రీ ఎ.వి. జగన్నాథం, దివంగత శ్రీ ఎస్.వి. రమణ మూర్తి పట్నాయక్, మరియు దివంగత కృష్ణ మూర్తి పట్నాయక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్లీనరీ సమావేశాన్ని ప్రారంభించారు.

ఎపి స్టేట్ శిష్టాకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు, ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. గౌరవ ఎన్నికల అధికారులుగా శ్రీ కె. మోహన్ రావు మరియు శ్రీ డబ్బిరు శ్రీనివాసరావు (వాసు) కో-ఆప్షన్ చేయబడ్డారు. శ్రీ నాగార్జున పట్నాయక్ ప్రెసిడెంట్ పదవికి నామినేషన్లను ఆహ్వానించారు మరియు 30 నిమిషాల సమయం ఇచ్చారు. పోటీదారులలో ఒకరిగా శ్రీకృష్ణారావు పేరును ప్రకటించారు.

ముఖ్య అతిథి శ్రీ బెహరాభాస్కరరావు◌ ప్రారంభోపన్యాసంతో సభ ప్రారంభమయింది. నోయిడాకి చెందిన శ్రీ వెంకుమహంతి మోహనరావు, శ్రీ డబ్బీరు శ్రీనివాసరావు (వాసు) సమక్షంలో ఆంధ్రప్రదేశ్ తోపాటు ఒరిస్సా, చత్తీస్ ఘడ్, వెస్ట్ బెంగాల్, తమిళనాడు, తెలంగాణా, మధ్యప్రదేశ్, ఢిల్లీ తదితర రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా శ్రీ డి వి కృష్ణారావుగారిని ఎన్నుకొన్నారు

శ్రీ కృష్ణారావు APSRTCతో సహా అనేక కార్మిక సంఘాలకు ఎన్నికైన నాయకుడు. తెలంగాణలోని స్వచ్ఛంద సంస్థలతోనూ అనుబంధం ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శిష్టకరణం సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా, ఓబీసీ సాధన కమిటీ జాతీయ కన్వీనర్‌గా పనిచేస్తున్నారు.

ఈ సందర్భంగా శ్రీ బెహరా భాస్కర్‌రావు మాట్లాడుతూ ఐక్యంగా ఏదైనా సాధించాలంటే జాతీయ స్థాయిలో ఒకే సంఘం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీ ఎ.వి. నాగార్జున పట్నాయక్ కొత్తగా ఎన్నికైన సంస్థకు భవిష్యత్తులో జరిగే అన్ని ప్రయత్నాల్లో అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ



పోలుమహంతి ఉమామహేశ్వరరావు జాతీయ స్థాయి లక్ష్యాలను సాధించడంలో శ్రీ కృష్ణారావుకు తన అయాచిత మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసి, శిష్టకరణాల ఐక్యతను నిరూపించినందుకు శ్రీ



కృష్ణారావు అందరికీ తన ప్రగాఢ కృతజ్ఞతలు తెలిపారు. శిష్టకరణాలకు ఓబీసీ హోదా సాధించేందుకు తనవంతు కృషి చేస్తానని సభకు హామీ ఇవ్వడంతోపాటు అఖిల భారత శిష్టకరణ సంఘం ముందుకు తీసుకెళ్లేందుకు అందరి సహకారం కావాలని కోరారు.

శ్రీ కృష్ణా రావు గారికి "లేఖ" హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేస్తుంది.

# కీర్తి కిరీటాలు

## చి. అక్షయకు టిఎస్ ఎస్ ఎస్ సి లో 10/10



నారాయణ ఇ-టెక్నో హై స్కూల్, నిజాంపేట్, హైదరాబాద్ విద్యార్థిని, శ్రీ రేగిడి కరుణాకర్ పట్నాయక్ మరియు శ్రీమతి అరుణ కుమారి గర్వించదగిన కుమార్తె చి. రేగడి అక్షయ, ఆమె టిజి ఎస్ ఎస్ సి బోర్డ్ ఎగ్జామ్ లో 10/10 స్కోర్ చేసింది. లేఖ తరపున అభినందనలు.

## యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవ అతిధిగా డా. రాజేష్

డా. బుడుమూరు రాజేష్ (ప్రొఫెసర్ & ఐఐపిసి హెడ్- ఎఐటిఎఎమ్ మరియు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు - డిఆర్ బిఆర్ ఎయు) గారు ఎచ్చర్లలో గల డా. బి ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి అతిథిగా పాల్గొన్నారు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## అమెరికా లో ప్రేక్షకుల ని మంత్ర ముగ్ధులను చేసిన శ్రీకాంత్ నృత్య బృందం

భారత ప్రభుత్వం ద్వారా అమెరికా పర్యటన కు వెళ్లిన డా. శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్య బృందం వందే భారతం మరియు ఐసిసిఆర్ సహకారం తో మొదటి మూడు ప్రదర్శనలు అమెరికా రాజధాని అయిన వాషింగ్టన్ డీసీ లో జరుగుతున్న 17వ ఏటీఏ మహాసభల్లో కూచిపూడి నాట్య ప్రదర్శన తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసి కార్యక్రమానికే ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. అమెరికా యొక్క భారత రాయబారి తరంజిట్ సింగ్ సందు, క్రికెటర్ కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, క్రిస్ గేల్, జిఎంఆర్ గ్రంధి మల్లికార్జున రావు గారు మరియు మంత్రులు ప్రదర్శనను తిలకించి ఆనంద పరవశులు అయి అభినందనలు తెలియచేశారు. అమెరికా - భారత రాయబారి తరంజిత్ సింగ్ సందు వేదిక పై గురు శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్య బృందానికి సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## శ్రీ రవికుమార్ కు ఎ. పి. బార్ అసోసియేషన్ లో సభ్యత్వం




శ్రీ త్యాడ రవికుమార్ (విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ త్యాడ వెంకటమృత్యుంజయ శర్మ గారి అబ్బాయి) గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టులో బార్ అసోసియేషన్ లో సభ్యులయారు.

వీరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేద్దాం

## వినియోగదారుల సంఘం మీడియేటర్ గా శ్రీ విశ్వేశ్వరరావు నియామకం

న్యాయవాది, సీనియర్ జర్నలిస్టు, విశాఖపట్నం గోపాలపట్నం వాస్తవ్యులైన శ్రీ వాండ్రంగి విశ్వేశ్వరరావు ని జిల్లా వినియోగదారుల సేవాసంఘం-2 నకు మీడియేటర్ సభ్యునిగా నియమించారు. వీరికి అభినందనలు.



## గ్రూప్ వన్ సర్వీస్ లో చి. శ్రీ హర్షిత్ ఎంపిక



గ్రూప్ వన్ సర్వీసెస్ లో మన శిష్టకరణాలు కు చెందిన చి. రాజాం శ్రీ హర్షిత్ గ్రూప్ వన్ సర్వీసెస్ లలో ఎంపిక కాబడ్డాడు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర సర్వీసుల్లో సెంట్రల్ హోమ్ మినిస్టరి ఇన్స్పెక్టర్ గా సేవలందిస్తున్నారు. ఈయన విజయనగరం జిల్లా రాజాం కు చెందిన శ్రీ రాజాం అప్పల నరసయ్య హెచ్ ఎం. ఎం పి యు పి స్కూల్ తలతంపర, మరియు మన రాష్ట్ర శిష్టకరణ సంఘం వైస్ ప్రెసిడెంట్ గారి అబ్బాయి. “లేఖ “అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## శ్రీ గోపాలరావు కు “రక్తదాన శిబిరం చక్రవర్తి” బిరుదు

విజయనగరం జిల్లా మెంటాడ మండలం ఇప్పలవలస గ్రామస్తులు, మన శిష్టకరణప్రముఖులు అయిన శ్రీ ఇప్పలవలస గోపాలరావు (గోపిపట్నాయక్) గారిని రక్తదాన శిబిరం చక్రవర్తి పురస్కారంతో సత్కారం చేసినందుకు అభినందనలు తెలియజేద్దాం.



## డా. హరీన్ కుమార్ కు సత్కారం

శ్రీకాకుళం పట్టణంలో మన శిష్టకరణ ప్రముఖ వైద్యులు డా. రేగులవలస హరీన్ కుమార్, యమ్ డి (జనరల్ మెడిసిన్) (యస్ వి కార్డియాక్ అండ్ మల్టీ స్పెషాలిటీ, డాక్టర్స్ ప్లాజా, కాన్వెంట్ జంక్షన్, శ్రీకాకుళం) గారిని సన్మానించిన ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు. డా. హరీన్ కుమార్ గారు కోవిడ్ మొదటి వేవ్ సమయం నుండి కూడా ఎంతోమంది పేషెంట్లకు చక్కని సెవలందించి పేరుపొందారు. వీరిసేవలను గుర్తించి సత్కారం చేయడం జరిగింది. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావుకు సన్మానం

జాతీయ 'వైద్యుల దినోత్సవం' (జూలై 1, డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినం) సందర్భంగా, ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్), మచిలీపట్నం శాఖ, డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావు (విశ్రాంత రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య సేవల సంచాలకులు , ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్) ప్రజలకు, ముఖ్యంగా పేదలకు చేసిన ఎనలేని సేవలని గుర్తించి సన్మానించింది.

ఈ సందర్భంగా డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావుకు సిష్టికరణ సంఘం తరపున ‘లేఖ’ అభినందనలు తెలియజేస్తున్నది.

క్రొవ్విడి కుటుంబానికి చెందిన డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావు మచిలీపట్నం (బందరు) వాస్తవ్యులు. ఈయన 1965లో గుంటూరు వైద్య కళాశాల, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎం.బి.బి.ఎస్. ఉత్తీర్ణులయ్యి గోల్డ్ మెడల్ సాధించారు. సిష్టికరణం సామాజికవర్గం నుంచి ఎం.ఎస్ (గుంటూరు వైద్య కళాశాల, 1968) చేసిన తొలి వైద్యుడు ఈయనే కావచ్చు. డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో అత్యున్నత వైద్య పదవి అయిన రాష్ట్ర వైద్య మరియు ఆరోగ్య సేవల సంచాలకులు పదవిని అత్యంత సమర్ధవంతంగా నిర్వహించారు.

ఈ చిత్రంలో చీరాల ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆదివిష్ణు శేషు కుమార్ (సిష్టి కరణ సామాజిక వర్గానికే చెందిన వారు) డాక్టర్ కె.ఎస్.వి.ప్రసాదరావు గారి కుడి వైపున చూడవచ్చు.



## హ్యూమన్స్‌రైట్స్ కౌన్సిల్ సభ్యురాలిగా శ్రీమతి ప్రశాంతి పట్నాయక్

రాష్ట్రహ్యూమన్స్‌రైట్స్ కౌన్సిల్ సభ్యురాలిగా తగరపువలసకు చెందిన శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ ఎంపికయ్యారు. ఆమె చేసిన సేవలు గుర్తించిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ ఛైర్మన్ షేక్ షేర్‌ఖాన్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రశాంతి పట్నాయక్ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ జివిఎంసి రెండవ వార్డు వైకాపాలో పని చేస్తున్నారు. తన పేరును ఢిల్లీ కార్యాలయానికి జగనన్న జాతీయ సేవా ట్రస్టు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. సురేంద్ర రాజు పంపించి పదవిని అందించారని, ఆయనకు షేక్ హజీ షేర్ ఖాన్‌కు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.



## శ్రీ సత్యనారాయణ కు కోడి రామకృష్ణ పురస్కారం

శతాదిక చిత్రాల దర్శకుడు కోడి రామకృష్ణ పుట్టినరోజు పురస్కరించుకుని ప్రముఖ సినీ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ ఆద్వర్యంలో హైదరాబాద్ ప్రసాద్ లాబ్స్ లో కోడి రామకృష్ణ సినీ అవార్డుల ప్రదానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకొల్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు శ్రీ మానాపురం సత్యనారాయణ కు కోడి రామకృష్ణ బహుముఖ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ హీరో సుమన్, అశోక్ కుమార్, దివ్య వాణి, రేలంగి నరశింహారావు, వాకాడ అప్పారావు, కోడి రామకృష్ణ కుమార్తె దివ్య దీప్తి తదితరులు పాల్గొన్నారు.

మానాపురం సత్యనారాయణ కు అవార్డు రావడం పట్ల పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షుడు కె.వి. కృష్ణ వర్మ, గౌరవ అధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి జక్కంపూడి కుమార్, కోశాధికారి కొణిజేటి గుప్త, ఉపాధ్యక్షులు డాక్టర్ కెఎస్ పిఎన్ వర్మ, విటాకుల వెంకటరమణ, దాసరి నాని, నడపన శ్రీనివాసరావు, షేక్ పీర్ సాహెబ్, కొల్లి కొండ ప్రసాద్, సోమంచి శాస్త్రి, జిఎస్ఎన్ రవి అభినందించారు.




## లయన్స్ క్లబ్ పి.ఆర్.ఓ గా శ్రీ సత్యారావు

నవవసంతం లోకి అడుగిడుతూ, ఎప్పుడు కొత్త ఆలోచనలతో ఎప్పటికప్పుడు నూతనత్వాన్ని తన సొంతం చేసుకుని, నిరాడంబరమైన జీవనయానం తనకిష్టమైనదిగా భావిస్తూ, బలివాడని భలేవాడుగా సార్ధకం చేసుకున్న శ్రీ బలివాడ సత్యారావును లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, లయన్స్ క్లబ్, గాజువాక, వైజాగ్ లో పి.ఆర్.ఓ గా నియమించారు. ఇటువంటి సామాజిక స్ఫూర్తి గల పదవులు, మరెన్నో అధిరోహించాలని “లేఖ” హృదయపూర్వక అభినందనలు.



# సంపాదకీయం

## పేరు, పేరు న అభినందనలు

శిష్టకరణ సమాజ బంధువులకు పేరు, పేరున "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

జులై నెల లో అత్యధిక శిష్టకరణ సమాజ



కార్యక్రమాలు ను మనము వీక్షించవచ్చు. అవి అన్ని ఎటువంటి పక్షపాతం అవకాశము లేకుండా మా టీం కు అందినతవర్కు ఎటువంటి పక్షపాతాన్ని కి తావు ఇవ్వక లేఖ లో వేయడం జరిగింది. ఎన్ని సంఘాలున్న, సమూహాలు ఉన్న ఒకఆశయం(cause) కోసం జనాభా లో కనీసం అధిక శాతం ఒక వేదిక కు రాగలరని, రప్పించగలరని జులై కార్యక్రమాలు నిరూపించాయి. ఇది వ్యక్తి ఆకర్షణ కంటే కూడా ఓబీసీ సాధన కు మనవారు కట్టిన పట్టం. ఇదే నిబద్ధతతో, స్ఫూర్తి తో ముమ్మందు ఓబీసీ కార్య సిద్ధి లో అందరూ అన్ని సమూహాలు సమిష్టి గా కాకపోయినా విడి, విడి గా పోరాటం చేసినా, ప్రతి రోజూ ఎవరో ఒకరు శిష్టకరణం గళం ఢిల్లీ గల్లీలో, పార్లమెంట్ వరకు చేరుకోగలిగితే మన ఓబీసీ కల సిద్ధించి ముందు తరాలు కు ప్రయోజనం చేకూరి మనము కూడా ఆర్థికంగా, సామాజికంగా, శాసించే రోజు రాకపోదు. అందుకు అందరూ అన్ని గ్రూప్లులు, వ్యక్తులు కారణభూతులు అవుతారు. అది సాధ్యం అని జులై నెల వివిధగ్రూప్స్,సంఘాల శిష్టకరణ సమాజ కార్యక్రమాలు నిరూపించాయి.

వీటితో పాటు హెల్పింగ్ హాండ్స్, కెరీర్ ప్లస్, వివాహ పరిచయ వేదిక లు వంటి గ్రూప్స్ ల ద్వారా కూడా పలువురు లబ్ది పొందుతున్నారు. ఇది ఒక నవశకానికి నాంది అని , "లేఖ "విశ్వసిస్తుంది.ఇటువంటి కార్యక్రమంలు. చేపట్టి, శ్రమించి, విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరు, పేరు న మరోసారి హృదయపూర్వక అభినందనలు .. ఈ శ్రావణ మాసం అందరికి శుభాలను చేకూర్చాలని ఆశిస్తూ...

*- జె.వి. చంద్రబాబు మరియు లేఖ టీం*

# ముఖాముఖీ

## అందరికీ విజయాన్ని ఆపాదించే తత్వం

***లేఖ ఈ సంచికలో, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విలువలను బలంగా విశ్వసించిన ఒక విజయవంతమైన వ్యక్తిని పరిచయం చేస్తుంది. అతను ఏ వ్యక్తి యొక్క విజయానికైనా నేరుగా జట్టుకృషి మరియు ఐక్యతకు క్రెడిట్ ఇస్తారు. అతను మన కమ్యూనిటీ గ్రూప్, ఆల్ ఇండియా ప్రవాస శిష్టకరణం అసోసియేషన్ (AIPSKA)కి సెక్రటరీగా కూడా తన సేవలను అందిస్తున్నారు. ఇక మనం బలివాడ హరి మోహన్ పాత్రో వ్యక్తిత్వం గురించి తెలుసుకుందాం.***

***మీ బాల్యం మరియు విద్యాభ్యాసం గురించి పంచుకోండి.***

నేను విజయనగరంలో ఒక సనాతన కుటుంబంలో పుట్టాను మరియు కోరాపుట్, టిట్లాగఢ్, కాంతభాంజి మరియు విశాఖపట్నంలో పెరిగాను. 2001లో మా నాన్నను కోల్పోయాం. నా తండ్రి వినయం, ఆప్యాయత, తాదాత్మ్యం మరియు పోరాటం వంటి జీవన విలువల వారసత్వాన్ని మిగిల్చారు, కొన్నింటిని నేను భరించడానికి మరియు ప్రేమించడానికి ప్రయత్నిస్తాను. నేను సైన్స్‌లో గ్రాడ్యుయేట్ మరియు మార్కెటింగ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్. నేను QMS, EMS & OHSAS మేనేజ్‌మెంట్ సిస్టమ్స్ యొక్క సర్టిఫైడ్ లీడ్ ఆడిటర్ని కూడా; ఇండియన్ మర్చంట్ ఛాంబర్ యొక్క జాతీయ స్థాయి RBNQA అవార్డుల సర్టిఫైడ్ ఎగ్జామినర్; మరియు ఆదిత్య బిర్లా గ్రూప్ యొక్క సర్టిఫైడ్ సీనియర్ అసెస్సర్ ఆఫ్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులు.

***మీరు ఒకటి కోరుకున్నారు, కానీ మీ కెరీర్‌లో మరొకదానిలో పురోగతి సాధించారు. మాతో పంచుకోండి.***

నేను 19 సంవత్సరాల వయస్సులో కోరమండల్ పెయింట్స్ & కెమికల్స్ లిమిటెడ్‌తో నా వృత్తిని ప్రారంభించాను. తరువాత, నేను 1996లో భారతదేశపు మొట్టమొదటి నిజమైన MNC, ఆదిత్య బిర్లా గ్రూప్‌లో చేరాను మరియు వైజాగ్, వాపి మరియు భువనేశ్వర్‌లో వివిధ భౌగోళిక ప్రాంతాలలో పనిచేశాను. నాకు భారత ప్రభుత్వంలో క్లాస్ I అధికారిగా పని చేయాలనే ఆశయం ఉండేది. కుటుంబంలో ఆర్థిక పరిస్థితులవలన, నేను నా కెరీర్‌ను ముందుగానే ప్రారంభించాల్సి వచ్చింది.

***మీ అవార్డ్‌లు, రివార్డులు, ప్రయాణం గురించి మా యువతకు స్ఫూర్తినిచ్చేలా షేర్ చేయండి.***

నా నైపుణ్యం నన్ను బంగ్లాదేశ్, థాయ్‌లాండ్ మరియు ఇండోనేషియా వంటి దేశాలకు ఆదిత్య బిర్లా గ్రూప్‌కు ప్రాతినిధ్యం వహించేటట్టు చేసింది. IMC రామకృష్ణ బజాజ్ నేషనల్ క్వాలిటీ అవార్డు ఫ్రేమ్‌వర్క్‌పై థాయ్ కార్బన్ బ్లాక్ (TCB), రిలయన్స్ ఎనర్జీ, అశోక్ లేలాండ్, గ్రాసిమ్ హరిహర్ వంటి అంతర్జాతీయ కార్పొరేట్‌లను అంచనా వేసిన ఘనతను నేను తీసుకుంటాను.

నేను 2008, ఢాకాలో ఇంటర్నేషనల్ క్వాలిటీ కంట్రోల్ కాంపిటీషన్ ట్రోఫీని కైవసం చేసుకున్నాను. EMIL యొక్క ఫెర్రో అల్లాయ్స్ విభాగంలో పనిచేస్తున్నప్పుడు నేను "సంవత్సరపు ఉత్తమ ఉద్యోగి"ని పొందాను నేను 2003, 2004 & 2005లో ఆదిత్య బిర్లా గ్రూప్‌చే యంగ్ అచీవర్ కేటగిరీ అవార్డులకు నిరంతరం నామినేట్ అయ్యాను మరియు ఈ సంవత్సరాల్లో వరుసగా మూడుసార్లు నిలువుగా పదోన్నతులు పొందాను.



***మన సంఘం సభ్యులకు మీ సందేశం ఏమిటి?***

నేను 2014 నుండి 2017 వరకు భువనేశ్వర్ శిష్టకరణ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా పనిచేశాను. ప్రస్తుతం, AIPSKA జనరల్ సెక్రటరీ హోదాలో సమాజ అభ్యున్నతి కోసం సేవ చేస్తున్నాను. శిష్టకరణం వారసత్వం, సంస్కృతి, సంప్రదాయం ఆభరణమని మన యువత తెలుసుకోవాలి. దానిని భద్రపరచండి మరియు సంస్కృతిని గౌరవించండి మరియు దానిని స్వంతం చేసుకోండి. విజయం యొక్క శిఖరాన్ని సాధించడానికి ఎల్లప్పుడూ నేర్చుకొనే జోన్‌లో ఉండటానికి ప్రయత్నించండి. ఒక జట్టుగా కలిసి ఉండాలని, ఏదైనా సాధించాలంటే అదే మంత్రం కావాలని మన పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. నా జీవితంలో నా విజయం వెనుక నా తల్లిదండ్రులు, కుటుంబం, తోటి సంఘం సభ్యులు మరియు సహచరులు ఉన్నారు. నా నైపుణ్యం, నా టీం విజయ మంత్రం.

**శ్రీ బలివాడ హరి మోహన్ పాత్రో**

| | |
|---|---|
| తండ్రి: | కీ.శే . శ్రీ బలివాడ ఇంద్ర మోహన్ పాత్రో |
| తల్లి: | శ్రీమతి కల్లేపల్లి ఇందిరాదేవి |
| జీవిత భాగస్వామి: | శ్రీమతి రఘుమహంతి మాధవి |
| తోబుట్టువులు: | శ్రీ బి.ఆర్.ఎం. పాత్రో (అన్నగారు), శ్రీమతి మానాపురం సుధారాణి (చెల్లెలు) |
| కూతురు: | రూర్కెలాలో NITలో B.Tech చదువుతోంది |
| కొడుకు: | XII క్లాస్ చదువుతున్నాడు |
| స్వస్థలం: | విశాఖపట్నం |

***లేఖపై మీ అభిప్రాయం దయచేసి.***

సంఘం ఐక్యతను బలోపేతం చేసేందుకు లేఖ ఒక బలమైన సాధనంగా పనిచేస్తోంది. ఇది శిష్టకరణం సంఘం యొక్క మేధోపరమైన మూలధనాన్ని ఒకచోట చేర్చడంపై కూడా నిరంతరం దృష్టి సారించింది. ప్రతి నెల మొదటి ఆదివారం లేఖను విడుదల చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా సంఘాన్ని ఏకం చేయడంలో జట్టు నిబద్ధత మరియు వారి అభిరుచిని చూపుతుంది.

***ఆయన కెరీర్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లేఖ ఆకాంక్షిస్తుంది.***

*ముఖాముఖి -జె. వి. చంద్రబాబు*

*సంకలనం - మంత్రి నరసింహా రావు*

# బహిరంగ వేదిక

## వి"శిష్ట"కరణాలు

విశాఖ శిష్టకరణాలు
విశిష్టమైన కరణాలు
సామరస్య సంఘీభావాలు,
సనాతన, అభ్యుదయాలు
అభివృద్ధికి సోపానాలు
నాకవే అందమైన ఆశలు

తాతమ్మతో బాల్యమమూల్యం
అమ్మనాన్నల నీడ ప్రేమమయం
కౌమారం కవిత కళావిర్భావం
విజ్ఞాన వీధుల్లో విద్యాభ్యాసం,
'కొలువు'దీరిన విజయదరహాసం,
విశాఖతో పెనవేసిన అనుబంధం...

జాలరిపేట నుండి జగత్విఖ్యాతపురిగా,
అభివృద్ధి పథాన అంచెలంచెలుగా,
ఎదిగె నా వైజాగు ఎందరికో నీడగా,
విశ్వవిజేతలైనా విశాఖ వాసులమే కదా,
ఏరులన్నీ సముద్రాన చేరునటుల,
నేనొచ్చి కలవాలి వాల్తేరు మట్టిలోన...

చరిత్రపుటల్లో విశాఖ వాసిని,
అపరిమిత జ్ఞాపకాల వారధిని,
మనోఫలకాన ముద్రించిన లేఖిని,
ప్రియ సంభాషణల ప్రేమపిపాసిని,
శిష్టకరణాలు విశాఖ ఆభరణాలని,
గర్వంగా గొంతెత్తి చెప్పగలవాడిని...

*స్వీయ రచన:*
*డబ్బీరు వెంకట రమణమూర్తి (శరత్) భాగ్యనగరం*
*రిటైర్డ్ ఇస్రో శాస్త్రవేత్త*

## వెలుగు కోసం... శ్రీ భాస్కర పట్నాయక్ జీవన యానం






మన శిష్టకరణప్రముఖ రిటైర్డు బ్యాంకు ఉద్యోగి శ్రీ భాస్కర్ పట్నాయక్ భారతదేశం లోనే బ్యాంకులో ఉద్యోగం సంపాదించిన మొట్టమొదటి అంధుడైన ఉద్యోగి అతను. ప్రభుత్వరంగ ఆంధ్రాబ్యాంకులో అతను 37 సంవత్సరాలు వివిధ కేడర్‌లలో పని చేసి ఎన్నో వివక్షతలను ఎదురుకుంటూ ఎన్నో డిగ్రీలు సంపాదించుకుని రిటైర్ అయ్యారు. భారతరాష్ట్రపతి శ్రీ ఆర్ వెంకట్రామన్ గారి చేతులమీదుగా అవార్డునందుకున్నారు. ఆయన జీవితచరిత్రను అదే బ్యాంకులో పని చేసిన శ్రీ చెరుకూరి మురళి కృష్ణ “వెలుగు కోసం, భాస్కర పట్నాయక్ జీవన యానం" అనే పుస్తకం రూపంలో రాశారు. ఆ పుస్తకం ధర 250 రూపాయలుగా నిర్ణయించి ఆ పుస్తకాలు అమ్మగా వచ్చిన డబ్బులని ఒక కార్పస్ ఫండ్ గా ఉంచి దానిని వికలాంగుల క్షేమం కోసం వినియోగించాలని వారి ఆకాంక్ష. ఆ పుస్తకం చదివిన ప్రతివొక్కరు కన్నీరు కార్చని వారు ఉండరని నా భావన. ఆ పుస్తకం చదివినప్పుడు ఒక అద్భుతమైన ఇన్స్పిరేషన్ కలుగుతుంది. చదవడం మొదలుపెడితే పూర్తి చెయ్యకుండా ఆపలేరు.

మీరందరు ఆ పుస్తకాన్ని తప్పక కొని చదవాలని కోరుచున్నాము. ఈ పుస్తకం జూన్ 2022 నెలలో విడుదలయింది. కొనదలచినవారు శ్రీ చెరుకూరి మురళీకృష్ణ 8008001356 గారిని సంప్రదించగలరు.

శ్రీ భాస్కర్ పట్నాయక్ గారిని సాదరంగా ఆహ్వానించి తమనివాసంలో ఫలపుష్పాదులతో శాలువతో సత్కారం చేసిన మన శిష్టకరణప్రముఖులు, పి యమ్ పాలెం వాస్తవ్యులు, రిటైర్డు ఆంధ్రాబ్యాంకు అధికారి శ్రీ మణిపాత్రుని శివకుమార్ పట్నాయక్ గారు. వీరికి అభినందనలు.

శ్రీ భాస్కర్ పట్నాయక్ గారు మన శిష్టకరణాలకే గర్వకారణం. స్ఫూర్తిదాయకం.

*-శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారి సౌజన్యం తో*

## ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో తెలిసిన వాడే శిష్ట కరణం!!

బంధు మిత్రులకు నమస్సులు...గత కొన్నేళ్లుగా శిష్ట కరణం ఐక్యత కోసం మన వాళ్ళు చేస్తున్న ప్రయత్నాలు, కొంత వరకూ ఫలప్రదం అయ్యాయి...ఐతే నాకు తెలిసి మనం ఎప్పుడు ఐక్యతగానే ఉన్నాం....ప్రతీ కులం లోను ఈ పదం దారాళంగా వాడుతారు. అయినా వాళ్ళు ఐక్యత తోనే అన్ని సాధిస్తుంటారు మనం అంతే.... మనం అక్కడక్కడ చిన్న చిన్న విభేదాలు... వస్తుంటాయి (అభిప్రాయ బేదాలు ) ఉన్నంత మాత్రాన ఐక్యత లేదని కాదు.... రాబోయే ఎన్నికల్లో మంచి లీడింగ్ పార్టీ నుంచి శాసనసభకు పోవుటకు పార్టీ టికెట్ కోసం ప్రయత్నించి... సాదించాలి,దానిపై దృష్టి పెట్టాలి. ఈ అవకాశం ఎవరికీ వచ్చిన మనవాళ్ళు కలిసి కట్టుగా ఖచ్చితంగా పనిచేస్తారు ఇది ముమ్మాటికీ నిజం.... మళ్ళీ బేధాభిప్రాయాలు కులం కోసం మామూలే.... అంటే దీనర్థం ఐక్యత లేదనికాదు.... అభప్రాయాలు వేరైన... అభివృద్ధి మాత్రం శిష్టకరణ సమాజమే.... ఈ జాడ్యం ఇప్పటిది కాదు భారత దేశం స్వాతంత్ర... పోరాటం లొ కూడ దేశ నాయకులకి అభిప్రాయబేధాలు ఉండేవి. ధ్యేయం మాత్రం భారతదేశ స్వతంత్రం సంపాదించడం. నిన్నటి వరకు ఒకరికొకరు విమర్శించిన వారు కూడా మనకు సంఘాలు ఉండడం వల్ల రాబోయే తరాలకు భరోసా వచ్చిందని చాలా మంది అంటున్నారు ...శిష్టకరణ సమాజ సేవ కై విలువైన సమయాన్ని డబ్బును వెచ్చిస్తున్నపుడు కూడా ఎవరో ఒకరు ఈయనకు ఎదో ప్రయోజనం ఉందని కూడా అన్న వారు ఉన్నారు...సంఘంలొ ఓటు బ్యాంక్ ఉందని అన్నీ పార్టీల ప్రముఖులకు తెలియజేయాలి ...కానీ ఇప్పటి వరకూ మనం ఏ రాజకీయ పార్తీకి బెండ్ కాకుండా తటస్థ వైఖరి తో ఉన్నాం ...మనది దొరల కుటుంబాలు, దానికి తోడు పూర్వపు రాజకీయ నేపద్యాన్ని కలిగిన కుటుంబాలు కరణాలకు నిక్కెక్కువ అన్నట్టు వ్యవహరించాలి ...మరెన్నో ధార్మిక కార్య క్రమాలు ఎవరిని ఆశించ కుండా మన సంఘుల లొ చేస్తున్నాము ఒక కార్యక్రమానికి ఇంత ఖర్చు అవుతుందని లెక్క వేసి, ఎవరో ఒకరిపై వేయకుండా అందరం భరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలి అప్పుడు అందరికి సంఘాలపై పట్టు, అధికారం, మమకారం ఉంటుంది ...ఇక ముందు కూడా ఇలాగే నిర్వహించాలి ...మన కున్న కొద్దిపాటి మేధాశక్తీ తో, మనకున్న వనరుల పరిమిత డబ్బులతో కొంత మేరకు మన సంఘాల్ని మనమే పటిష్టం చేయ గలిగాలి ...ఇందులో నా ఐడియాలాజీ కి రాని వారు కొత్త ఐడియాల తో సంఘాల్ని పటిష్ట పరచాలి. సంఘం అంటే నా దృష్టి లొ కులం....ఆలా కూడా వాయిస్ పెరగొచ్చు ...అప్పుడు మన గ్రూప్ చైతన్య వంతమవుతుంది ...ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి...దాన్ని సాగ దీయకుండా వేరే వారి మనొభావాలు దెబ్బ తీయ కుండా మనం ఏది సాధించాలి అనుకున్నామో టార్గెట్ పై ధ్రుష్టిపెట్టాలి..... వాదులడుకోవడం కాదు ముఖ్యం వాట్సప్ గ్రూపులను వాడుకుందామ్...ఎక్కడ నెగ్గాలో కాదు ఎక్కడ తగ్గాలో... మనకు బాగా తెలిసిన వారం మనమే!! వినమ్రత తో....

*- హరిబాబు బలివాడ*

# ఆలంబన క్షేత్రం

## ఆలయానికి బెలగాం వారి విరాళం

మన శిష్టకరణ ప్రముఖ రాజకీయనాయకులు, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం ప్రధానకార్యదర్శి, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం వాస్తవ్యులు అయిన శ్రీ బెలగాం జయప్రకాశ్ నారాయణ పార్వతీపురంపట్టణంలోని దుర్గచెట్టువద్ద పునర్నిర్మితమౌతున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్పస్వామి వారి



అలయనిర్మాణానికి వారి పితృదేవులు కీ.శే. బెలగాం రామశంకరరావు గారి జ్ఞాపకార్థం 1,00,000/- రూపాయలు విరాళంగా ఆలయ ధర్మకర్తలయిన శ్రీ యం కాళిదాసుయాజిగార్కి అందజేశారు.

## 120 విద్యార్థుల కు ఉచిత నోట్ బుక్స్ పంపిణి

శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరిష్కార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలతో భాగంగా గోపాలపట్నం బి సి కాలనీలో గల ప్రాధమిక పాఠశాల లో గల 120 మంది చిన్నారులకు విద్యను ప్రోత్సహించే దిశగా ఉచిత నోట్ పుస్తకాలు మా సొంత నిధులతో స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీ కె వేణుగోపాలరావు గారు, చైర్మన్ కాకి శంకర్రావు స్కూల్ టిచర్ జి విజయలక్ష్మి మరియు



విద్యార్థులు తల్లిదండ్రులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ గారి నిర్వహణ లో జరిగింది. వారికి అభినందనలు.

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ చే కాలేజీ ఫీజు చేయూత

విశాఖ జిల్లా గాజువాక వాస్తవ్యులు శ్రీ చౌదరి తిరుమల రావు (లిఫ్ట్ ఆపరేటర్), శ్రీమతి చౌదరి లక్ష్మి, పెద్ద కుమార్తె చౌదరి చంద్రా మని GNM



(జనరల్ నర్సింగ్) పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ బేసిక్ బీ ఎస్ సీ నర్సింగ్ చదవడానికి బెంగళూరు కర్ణాటక లోని ఎమ్. ఆర్ కాలేజీ అఫ్ నర్సింగ్ లో జాయిన్ అయ్యారు. ప్రస్తుతం ఆ కుటుంబం ఆర్థిక సమస్యలతో ఉండి స్టూడెంట్ చౌదరి చంద్రా మణి చదువు నిమిత్తం ఫీజు కు ఇబ్బంది కలగడంతో మన గ్రూప్ బంధువు మరియు నిస్వార్థ సేవా మూర్తి అయిన శ్రీ డొంకాడ అనంత ప్రసాద్ శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ వాట్స్ అప్ గ్రూప్ కి తెలియజెయ్యడంతో, గ్రూప్ బంధువులు స్పందించి చేసిన ఆర్థిక సహాయం రూ. 35,000/- ను 17/07/2022 న నడుపూరు పెద గంట్యాడ లో శ్రీ కనక దుర్గా దేవి ఆలయం లో గ్రూప్ బంధువులు శ్రీ బాసూరి శ్రీనివాస రావు మరియు శ్రీ డబ్బీరు రమణ మూర్తి గారి చేతుల మీదుగా శ్రీ చౌదరి చంద్రా మణి ఫాథర్ శ్రీ చౌదరి తిరుమల రావు కి అందజెయ్యడం జరిగింది.

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమము – 14



విజయనగరం జిల్లా ఎస్. కోటలో శ్రీనివాస కాలనీలో మన కుల బంధువు మార్కొండ పట్నాయకుని సుదర్శన రావు గారు (ఫోన్ నెంబర్: 9440138045). ఇతనికి 72 సంవత్సరాలు. ముగ్గురు ఆడపిల్లలు. ముగ్గురు పిల్లలకి పెళ్లిళ్లు చేశారు. ఎవరు బ్రతుకు వాళ్లు బతుకుతున్నారు. గతంలో టైలరింగ్ చేసేవారు. తర్వాత ఆరోగ్యం పాడవడం వల్ల టైలరింగ్ ఆపేసి ఏజెన్సీ ఏరియాలో సంతల్లో బట్టలు అమ్ముకునేవారు. ఇప్పుడు కాలు, చేతులు తిమ్మిర్లు, నొప్పులు, కొంత లాగేయడం వల్ల, ఎక్కువ దూరం నడవలేక పోతున్నారు. దాని వల్ల ఎక్కడికి వెళ్లలేక ఇంట్లోనే ఉంటున్నారు. ఓల్డ్ ఏజ్ పెన్షన్ వస్తుంది. ఆ పెన్షన్ డబ్బులతోనే అతని కుటుంబానికి జీవనాధారం. వారికి కిరాణా షాప్ మీద ఇంట్రస్ట్ ఉండడం తో మనమంతా సహాయం చేసినట్లయితే వారితో కిరాణా షాప్ ని పెట్టించి వృద్ధాశ్రమాలకు వరుగులు తీసేవిధంగా కాకుండా వారి బ్రతుకు వారిని బ్రతికే విధంగా తోడ్పాటు అందించాల్సింది గా ప్రతి బంధువుని కోరుకుంటున్నాము. ఇట్లు అడ్మిన్స్ (సహాయం అందించేవారు 9392234863 (ఉమా మహేశ్వర రావు పక్కి) ఫోన్ పే ఆర్ గూగుల్ పే చేయాల్సిందిగా కోరుతున్నాము. *-జె.వి.చంద్రబాబు*

## విజయవాడ లో నోట్ బుక్స్ వితరణ



విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో కృష్ణాజిల్లా శిష్టకరణం సంఘం అధ్యక్షులు శ్రీ గుమ్మా ఉమాశంకర్ పట్నాయక్ సౌజన్యంతో శిష్టకరణ విద్యార్థులకు స్కూల్ నోట్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశిష్టకరణ సంఘం ప్రథమ ఉపాధ్యక్షులు శ్రీ బలివాడ శివకుమార్ పట్నాయక్ గారు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## అస్సాం వరద బాధితులకు శ్రీమతి సాయిసుజాత ఆహార పొట్లాల పంపిణి




అస్సాం రాష్ట్రంలో ఇటీవల సంభవించిన వరదలలో తక్షణసాయంగా ఆహార పొట్లాల పంపిణికి ఉడుత సాయంగా తన వంతు సాయం చేసి కొంతమందికి ఆహార పొట్లాలు అందించేందుకు సాయపడిన శ్రీమతి పోలుమహంతి (ప్రతాపరావు) శ్రీమతి సాయిసుజాత (ఆంధ్రప్రదేశ్ శిష్టకరణసంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారి సతీమణి) గారికి అభినందనలు తెలియజేద్దాం.

## శ్రీ వేణుగోపాల్ రావు కు సేవా ఆశ్రమం లో ఆశ్రయం

వృధ్యాపం తో బాధపడుతున్న సంతపేట కు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు శ్రీ బగ్గం వేణుగోపాల్ రావు ను పూర్వ విద్యార్థులు జివిఎంసి 4 వ వార్డ్ రామయోగి అగ్రహారం వద్ద గల సద్గురు సేవాశ్రమం లో చేర్పించారు. 1982 నుండి ఎంతోమంది కి విద్యాదానం చేసిన గోపి మాస్టర్ గారికి ఆశ్రయం ఇవ్వడమంటాడాయకమని ఆశ్రమ హెడ్ శ్రీ యోగ రాజ తెలిపారు.

ఈ విషయం తెలిసి మన శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు ఈవెంట్ కోసం అయన నంబర్ ని ఎలాగయినా పట్టుకొని ఆయనికి ఫోన్ చేసి మన శిష్టకరణం హెల్పింగ్ హేండ్స్ తరపున సహాయం చెయ్యొచ్చు కదా అని భావించాను. కాని ఆ ఆశ్రమంలో ఏ లోటు లేదు అన్ని వసతులను నాకు కల్పించారు అని చెప్పడం జరిగింది.

చేయూత 1/15

**ప్రైవేటు ఉపాధ్యాయునికి ఆశ్రమంలో ఆసరా**



సద్గురు సేవాశ్రమంలో వేణుగోపాలరావును చేరుస్తున్న పూర్వ విద్యార్థులు

తగరపువలస: వృద్ధాప్యంతో బాధపడుతున్న సంతపేటకు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు బగ్గాం వేణుగోపాలరావును పూర్వ విద్యార్థులు సోమవారం జీవీఎంసీ 4వ వార్డు రామయోగి అగ్రహారం వద్ద గల సద్గురు సేవాశ్రమంలో చేర్పించారు. ఆశ్రమం నిర్వాహకుడు యోగా రాజు ఈయనకు ఉచితంగా ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా యోగా రాజు మాట్లాడుతూ 1982 నుంచి ఇప్పటి వరకు ఎందరికో విద్యాభ్యాసం నేర్పించిన గోపీ మాస్టర్‌కు ఆశ్రయం ఇవ్వడం తమకు ఆనందదాయకమన్నారు. గోపీ మాస్టర్‌ను సీలాపు సురేష్‌రెడ్డి, ఏలూరు రాంబాబు తదితరులు ఆశ్రమంలో చేర్పించారు.

## కెరీర్ హెల్ప్ – శిష్టకరణం ద్వారా ఉద్యోగ ప్రాప్తి

మన శిష్టకరణాల గ్రూప్ లో రెండు గ్రూప్ లు విశిష్ట సేవ అందిస్తున్నాయి మన కులం వారికి. అవి హెల్పింగ్ హాండ్స్ మరియు కెరీర్ ప్లస్ 1 & 2.

శిష్టకరణం హెల్పింగ్ హాండ్స్ అడ్మిన్ శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు తాను పనిచేసే ఇండియన్ ఎక్స్ప్రెస్ లో వచ్చిన వేకెన్సీ గురుంచి కెరీర్ ప్లస్ లో పోస్ట్ చేసిన గంటలో మన బంధువురే బెలగాం దుర్గాప్రసాద్, విజయనగరం నుండి కాంటాక్ట్ చేయగా శ్రీ పక్కి ఉమామహేశ్వర్ రావు HR తో మాట్లాడి జాబ్ ఇప్పించారు.

ఈ సందర్భముగా శ్రీ బెలగాం దుర్గాప్రసాద్, శ్రీ మార్కొండపట్నాయకుని గౌరీప్రసాద్, అడ్మిన్ కెరీర్ ప్లస్ -శిష్టకారణం మరియు పక్కి ఉమామహేసరరావు, అడ్మిన్ శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ లకు కృతజ్ఞతలు తెలియ చేశారు. తనలాగే చాల మందికి కెరియర్ గైడెన్స్ ఇస్తూ ప్రోత్సహిస్తున్న ఈ గ్రూప్ క్రియెట్ చేసిన పెద్దలకి ధన్యవాదాలు తెలుపుతూ, తనకు లాగానే చాలా మందికి ఈ గ్రూప్ ఉపయోగ పడుతుంది అని సగర్వంగా చెప్పగలుగుతున్నాను అని అన్నారు.

## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
Ge.kravi@gmail.com
లేదా 9652233372.

దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శ్రీ బెనర్జీ తో ఎండాడ సభ్యుల సమావేశం

24.7.22నాడు అల్లిపురం కళ్యాణమండపంలో విశాఖపట్నం జిల్లా శిష్టకరణ అసోసియేషన్ సమావేశం కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అఖిలభారత శిష్టకరణ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కే. ఎల్ వెంకటేశ్వరరావు బెనర్జీ గారిని ఎండాడ బ్రాంచ్ తరపునుండి శ్రీ దధిరావు వెంకటరమణ మరియు కార్యవర్గ సభ్యులు కలవడం జరిగినది.



## శిష్టకరణాల బస్సు యాత్ర

శిష్టకరణ కులస్థుల స్థితిగతులు తెలుసుకునేందుకు, ఓబీసీ సాధనే లక్ష్యంగా, శిష్టకరణా లను సమాయత్తపరిచేందుకు త్వరలో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు శిష్టరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె మహంతి పిలుపునిచ్చారు. రాష్ట శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ అనూష పట్నాయక్, డైరెక్టర్ లతో సంప్రదించిన మేరకు త్వరలో బస్సు యాత్ర తేదీలు ఖరారు అవుతాయన్నారు. కార్పొరేషన్ ఛైర్బర్సన్, డై డైరెక్టర్ లతో పాటు, శిష్టకరణ అఖిల భారత, రాష్ట్ర జిల్లా, బ్రాంచ్ ల సమన్వయము తో ఈ బస్సు యాత్ర జరుగుతుందన్నారు. అల్లిపురంలోని సంఘం కమ్యూనిటి హాల్ లో జిల్లా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహంతి మాట్లాడుతూ గ్రూపులకు, విభేదాలకు తావులేకుండా శిష్ట కరణాలంతా ఒకే తాటిపైకి వచ్చి ఓబీసీ సాధించుకునే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాల వల్లే ఓ బిసి సాధ్యపడుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఆలిండియా

సంఘ అధ్యక్షులు కె. వెంకటేశ్వర బెనర్జీ మాట్లాడుతూ ఓబీసీ సాధించుకోవడంలో కార్యాచరణ రూపొందించుకునేందుకు శిష్టకరణ బంధువులందరిని ఉత్తేజపరచి వేగవంతం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహమూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ అరికతోట చంద్రమౌళి, జిల్లా కోశాధికారి శ్రీ డి. హరనాథ్, వివిధ బ్రాంచ్ ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కార్పొరేషన్ డైరెక్టర్ రూపొందించిన ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

నరసన్నపేట శాసనసభ్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారి 69 జన్మదినోత్సవం సందర్బంగా శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్ సీనియర్ జర్నలిస్ట్ శ్రీ సదాశివుని కృష్ణ రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న శ్రీ ధర్మాన కృష్ణదాస్ గారు. కార్యక్రమం లో విశ్రాంతి మేజిస్ట్రేట్ సదాశివుని ప్రభాకర రావు, ASI బి. మోహనరావు, తాళబత్తుల హరికుమార్ దత్తు లు పాల్గొన్నారు. మాబుగాం గ్రామంలో ఆయన స్వగృహం లో ఈ కార్యక్రమం జరిగింది.

## ఓబీసీ కొరకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల కి వినతి

ఓబీసీ జాబితాలో శిష్ట కర్ణాల చేర్చాలని కోరుతూ ఓబీసీ సాధన కు
వీలుగా ప్రయత్నాలను మరింత వేగవంతం చేసేందుకు ఏపీ శిష్ట కరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనుషా శశిధర్ పట్నాయక్ శుక్రవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి కి ఓబీసీ జాబితాలో శిష్ట కర్ణాల చేర్చాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణాలు సంఘం అధ్యక్షులు ఎస్. ఎన్. కె. మహంతి పాల్గొన్నారు. ఓబీసీ సాధనే లక్ష్యంగా శిష్టకరణా లను సమాయత్తపరిచేందుకు మరియు పార్టీలకు కులమతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వర్యులు వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన శిష్టకరణం కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా ప్రజల్లోకి ఇంకా చెరువుగా ఈ పథకాలను తీసుకెళ్లే విధంగా త్వరలో బస్సు యాత్ర నిర్వహించనున్నట్లు ఛైర్పర్సన్ అనూష శశిధర్ పట్నాయక్ మరియు ఏపీ స్టేట్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ ఎస్. ఎన్. కె. మహంతి సజ్జల రామకృష్ణా రెడ్డి గారికి తెలిపారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ముఖ్య సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి బస్సు యాత్ర చేపడుతున్న అందుకు కార్పొరేషన్ ఛైర్పర్సన్ గారిని మరియు రాష్ట్ర సంఘం అధ్యక్షులు మహంతి గారిని అభినందిస్తూ శిష్టకర్ణాల అభ్యున్నతికి ప్రభుత్వం తరపున సహాయసహకారాలు ఎల్లవేళలా అందుతాయని తెలిపారు.



## ఈడబ్ల్యూఎస్ సరిఫికేట్ దరఖాస్తు

మన రాష్ట్ర గౌరవనీయులైన శిష్టకరణం కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి అనుష శశిధర్ పట్నాయక్ గౌరవ జిల్లాల కలెక్టర్ కి EWS సర్టిఫికెట్ జారీ విషయంలో రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. దానికి అన్ని జిల్లాల కలెక్టర్లు స్పందించి జిల్లాల ఎమ్మార్వో అందరికీ ఆర్డర్స్ పాస్ చేశారు. తద్వారా అర్హులైన మన సభ్యులందరికీ ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ లభిస్తుంది. మీరు ఈ క్రింద తెలిపిన EWS సర్టిఫికెట్ Application criteria సరి పోతే మీకు తప్పకుండా లభిస్తుంది.



Annexure-I

Government of ..............
(Name & Address of the authority issuing the certificate)

INCOME & ASSEST CERTIFICATE TO BE PRODUCED BY ECONOMICALLY WEAKER SECTIONS

Certificate No. __________ Date: __________________

VALID FOR THE YEAR__________

This is to certify that Shri/Smt./Kumari ______________________ son/daughter/wife of ________________________ permanent resident of ______________________, Village/Street ______________ Post Office ______________ District__________ in the State/Union Territory __________________ Pin Code__________ whose photograph is attested below belongs to Economically Weaker Sections, since the gross annual income* of his/her 'family'** is below Rs. 8 lakh (Rupees Eight Lakh only) for the financial year ________. His/her family does not own or possess any of the following assets*** :

I. 5 acres of agricultural land and above;
II. Residential flat of 1000 sq. ft. and above;
III. Residential plot of 100 sq. yards and above in notified municipalities;
IV. Residential plot of 200 sq. yards and above in areas other than the notified municipalities.

2. Shri/Smt./Kumari ______________________ belongs to the _______ caste which is not recognized as a Scheduled Caste, Scheduled Tribe and Other Backward Classes (Central List)

Signature with seal of Office______________
Name ____________________
Designation ________________

Recent Passport size attested photograph of the applicant

# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్

## శిష్టకరణం యువత జ్యూట్ బ్యాగులు పంపిణీ

రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ సదాశివుని రమాశంకర్ రావు మరియు శ్రీ రఘుపాత్రుని నాగరాజు పట్నాయక్ చేతుల మీదుగా డివినిటీ హౌసింగ్ ప్రాజెక్ట్స్ కార్యాలయంలో పాత్రికేయ మిత్రుల సమక్షంలో జ్యూట్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది

ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు శ్రీ సదాశివుని రమా శంకర్ రావు మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పాలిథిన్ సంచులను నిషేధం విధించడం వలన వాటి స్థానంలో ప్రతి ఒక్క శిష్టకరణం కుటుంబంలో నిత్యవసర సరుకులు తెచ్చుకోవడానికి కాయగూరలు ఇతర వస్తువులు 15 కేజీల వరకు తెచ్చుకోవడానికి వీలయ్యే విధంగా మల్టీపర్పస్ జ్యూట్ బ్యాగ్ అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమాన్ని రానున్న రోజుల్లో ఉత్తరాంధ్రలోనే కాకుండా మిగతా జిల్లాల్లో కూడా శిష్టకరణం యువత పేరు మీద పంపిణీ చేస్తామని ఈ కార్యక్రమం తన చేతుల మీదుగా ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉందని" అన్నారు.

ప్రముఖ పాత్రికేయులు శ్రీ రఘుపాత్రుని నాగరాజ్ పట్నాయక్ మాట్లాడుతూ "ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల్లోనే పర్యావరణం పట్ల అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఈరోజు ప్రారంభమైందని ప్రభుత్వం వారి నిబంధనలకు అనుగుణంగా జ్యూట్ బ్యాగులు తయారు చేయించి శిష్టకరణం కుటుంబాలకు అందించే ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగదాయకమని శిష్టకరణం యువత అధ్యక్షుడు శ్రీ మానాపురం సురేష్ కుమార్ ను అభినందిస్తున్నామని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పర్యావరణం పట్ల అవగాహన కల్పించామని" అన్నారు.

## కూర్మన్నపాలెం అసోసియేషన్ ఇతర సంఘాలకు ఆదర్శ నీయం – శ్రీ దివాకర్

కుల అసోసియేషన్లు సభ్యుల సంక్షేమం కోరకు కృషి చేసిన నాడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని, ఇందుకు కూర్మన్నపాలెం శిష్టకరణాలు అసోసియేషన్ శాఖ ఉదాహరణ అని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శ్రీ దివాకర్ పక్కీ అన్నారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ సభ్యుల సమావేశంలోఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఉన్నారని, అయితే పేదవర్గాలకు, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం ఎంతో సంతృ ప్తినిస్తుందన్నారు. కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్నపలు కార్యక్రమాలు, ఇతర సంఘాలకు కూడా| ఆదర్శనీయమన్నారు. సేవలను మరింత విన్నృతం చేసేందుకు, పూర్తీ, సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.

శిష్టకరణాలు ఓబీసీ సాధనకు మావంతు కృషి చేస్తున్నామని, త్వరలో సాధిస్తామన్నారు. అనంతరం స్టీల్ ప్లాంట్ పూర్వ విజిలెన్స్ అధికారి ఉర్లం ప్రసాద్ మాట్లాడుతూ సభ్యులు ఒకరికొకరుసహాకరించుకోవాలని పేర్కొన్నారు. సభ్యులు ఐక్యంగాఉండాలని, అప్పుడే అన్ని విధాల అభివృద్ధిజరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లోప్రతిభ కనబర్చిన, సేవా కార్యాక్రమాలు నిర్వహించినవారికి సత్కరించారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్కార్యదర్శి సర్వ శ్రీ డి. సత్యారావు, అధ్యక్షుడు గంగవరం గోపి,ప్రతినిధులు డి.శ్రీనివాసపట్నాయక్, _ శేఖరమంత్రి శ్రీనివాస్, ఎస్. బాబురావు, మురళికృష్ణ, బలివాడ బుచ్చిబాబు, ఆంజనేయరావు, గర్భం నాగేశ్వరరావు, రవీంద్ర, డి. కృష్ణ, బా బు పట్నాయక్, బీవీ. కృష్ణ, ఎస్వరలక్ష్మి, డి. కళ్యాణి పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## "స్వా" నూతనకార్యవర్గ ఎన్నిక కై ప్రకటన విడుదల

తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణం (SWA) రాష్ట్ర కార్యవర్గ సమావేశం 24.07.2022, ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో అద్యక్షులు డీవి కృష్ణారావు శిష్ట కరణం మాట్లాడుతూ తామందరి ఆదరాభిమానాలతో నన్ను అఖిల భారత శిష్ట కరణం సంఘం అధ్యక్షుడిగా అన్ని రాష్ట్రాల నుండి అభినందనలు తో విచ్చేసి ఏకగ్రీవం గా ఎన్నుకునుందకు పేరు పేరు నా అభినందన ధన్యవాదములు తెలియచేస్తూ....

ప్రస్తుతం SWA హైదరాబాద్ కార్యవర్గం పరిపాలన సమయం ముగియడంతో SWA నూతన కార్యవర్గానికి ఎన్నిక జరగవలసి ఉంది. అందుకు గాను తేది: 21.08.2022 ఆదివారం SWA హైదరాబాద్ వారి సమీక్షం లో జనరల్ బాడీ ఏర్పాటు చేసి, నూతన SWA కార్యవర్గం ఎంపిక చేయడం జరుగుతుందని, అందుకుగాను, ఎన్నికల అధికారి లు గా D. V. రమణ మూర్తి, పార్థసారథి గార్లను నియమించుటకై అమొదించడమైనది. అందుకు గాను అధ్యక్షుల వారి సమీక్షం లో నూతన కార్యవర్గ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడమైనది.

ఇట్టి ఎన్నికకై

1) తేదీ :15. 08.2022 నామినేషన్లు

2) నామినేషన్ ఉపంహరించుకొనుటకు తేదీ: 18.08.2022

3) పరిశీలన కై తేదీ: 19.07.2022

4) నూతన కార్యవర్గ ఎన్నిక: 21.08.2022 ఉదయం 10.00 గం. నుండి మధ్యాహ్నం 1.00 గం. వరకు నిర్వహించి ఎన్నికల అధికారుల సమీక్షం లో నూతన కార్యవర్గం ప్రకటించబడుతుందని ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లి విజయకుమార్ గారు తెలియ పరచడం అయినది.

ఇట్టి కార్య వర్గ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర అన్ని జిల్లా లనుండి వున్న శిష్ట కరణం సమాజ బంధువు లందరూ అర్హులని, తమ సభ్యత్వ రుసుము తో పాటు నామినేషన్ దాఖలు కై రూ. 200/- చెల్లించి ఎన్నికలలో పాల్గొనవచ్చు నని, ఎన్నిక పూర్తిగా స్వేచ్ఛగా, రాజ్యాంగ బద్దంగా నిర్వహించబడునని ప్రస్తుత అధ్యక్ష, ప్రధానకార్యదర్శి తెలియ చేయడ మైనది. కావున నవ సమాజ నిర్మాణానికి ముఖ్యం గా శిష్ట కరణ యువకులు అత్యధికం గా పాల్గొని, సంఘాన్ని బలోపేతం చేయాలని అఖిల భారత శిష్ట కరణం అద్యక్షులు శ్రీ కృష్ణా రావు శిష్ట కరణం విజ్ఞప్తి చేశారు. ఇట్టి అంతర్జాల సమావేశం లో అద్యక్ష ప్రధాకార్యదర్శి లతో పాటు కోశాధికారి సర్వ శ్రీ పార్వతీశ్వర రావు, ఏ. ఆర్.కే. రావ్, D.V. రమణ మూర్తి, నారాయణ రావు, సత్య లక్ష్మి, వెంకటేశ్వర రావు, సంతోష్ , జయశ్రీ,శంకర్,ఆనంద్, మూర్తి, రమేష్,ప్రకాష్ రావు తో పాటు అనేక మంది సభ్యులు పాల్గన్నారు.

-మోటూరి నారాయణ రావు

## అభినందన సభ

హైదరాబాద్ ఫిలింనగర్ క్లబ్ లో శిష్టికరణం సమాజ యువ వ్యాపారవేత్త డా. ఉల్లిభద్ర నరేష్ బాబు ఏర్పాటు చేసిన ఒక ప్రైవేట్ ఫంక్షన్ లో ముఖ్య అతిధిగా హాజరైన శ్రీ డబ్బీరు కృష్ణారావు శిష్టకరణం ఆశీర్వాదిస్తూ యువత స్వయముపాది దిశగా కథం తొక్కాలని ... మరియు మరో ముఖ్య అతిధి గా విచ్చేసిన శ్రీ ఆర్.పి. పట్నాయక్ (సినీ సంగీత దర్శకులు) తన ప్రసంగం లో డా. నరేష్ బాబు ను చిన్నవయసులో అతి పెద్ద సామ్రాజ్యం సృష్టించినందుకు అభినందిచారు. ఇట్టి కార్యక్రమంలో డి. నరేష్, మంత్రి నర్సింహారావు, ఏలూరి అరుణ్కుమార్, టి.ప్రతాపరాజ్, డి.వి.నవీన్ పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్

## అథ్లెటిక్స్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ జిఎస్ పట్నాయక్ ఎన్నిక

ఇండియన్ అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనందుకు ఆల్ ఇండియా ప్రవాసాంధ్ర శిష్టకరణ చీఫ్ ప్యాట్రన్ మరియు సెయింట్ జేవియర్ చైన్ ఆఫ్ స్కూల్స్ యొక్క CMD డాక్టర్ GS పట్నాయక్‌కు అభినందనలు. అతను ప్రసిద్ధ ఒలింపిక్ ఛాంపియన్ పద్మశ్రీ మరియు అర్జున్ అవార్డు గ్రహీత శ్రీమతి అంజు బాబీ జార్జ్ మరియు అంతర్జాతీయ ఫేమ్ ఒలింపియన్, ఫ్లయింగ్ గర్ల్ శ్రీమతి, P.T. ఉష. డాక్టర్ పట్నాయక్ ఒడిశా రాష్ట్ర అథ్లెటిక్స్ అసోస్ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. మరియు అనేక ఇతర ప్రతిష్ఠాత్మక స్థానాలు.





नवभारत
छत्तीसगढ़ • ओडिशा
Bilaspur Main - 29 May 2022 - 29bsp

### जीएस पटनायक बने एथलेटिक्स फेडरेशन आफ इंडिया के उपाध्यक्ष

सेंट जेवियर्स परिवार ने हर्ष जताकर दी बधाई

■ नवभारत ब्यूरो । मुंगेली.
www.navabharat.news

आज चंडीगढ़ में एथलेटिक्स फेडरेशन आफ इंडिया की वार्षिक बैठक का आयोजन किया गया जिसमें सेंट जेवियर्स ग्रुप आफ स्कूल के प्रबंध संचालक जीएस.पटनायक को सर्व सम्मति से वाइस प्रेसिडेंट एथलेटिक्स फेडरेशन आफ इंडिया के रुप में चुना, श्री पटनायक वर्तमान में उड़ीसा प्रदेश एथलेटिक्स संघ के अध्यक्ष पद पर कार्यरत हैं. पटनायक के नेतृत्व में वर्तमान में 65 शालाओं का संचालन किया जा रहा है. पटनायक खेल और खिलाड़ियों को सदैव प्रोत्साहन देते हैं. शाला के सी ई ओ मुकेश सराफ ने बधाई देते हुए कहा कि इससे क्षेत्र में खेल के विकास को बढ़ावा मिलेगा, शाला के सहायक निदेशक ए.सामंत राय ने भी प्रसन्नता व्यक्त करते हुए बधाई एवं शुभकामनाएं दी. सेंट जेवियर्स हाई स्कूल मुंगेली के प्राचार्य शुभेंदु मंडल ने बताया कि पटनायक के उपाध्यक्ष बनने पर शाला परिवार में खुशी की लहर दौड़ गई एवं सेंट जेवियर्स स्कूल परिवार के लिए अत्यंत गौरवशाली उपलब्धि बताया और श्री पटनायक को अपनी शुभकामनाएं एवं बधाई प्रेषित कर अपनी खुशी प्रकट की है.

## డాక్టర్ అరుణ్ కుమార్ పట్నాయక్ కు గుర్తింపు

రాయ్‌పూర్‌లోని అమిటీ యూనివర్శిటీ డైరెక్టర్ పీఆర్, బిలాస్‌పూర్‌లోని అటల్ బిహారీ బాజ్‌పేయి యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సభ్యుడు డాక్టర్ శివమ్ అరుణ్ కుమార్ పట్నాయక్‌కు అభినందనలు. అతను గొప్ప పరోపకారి మరియు సామాజిక సేవకుడు. బిలాస్‌పూర్‌లోని డా. బి.ఆర్. అంబేద్కర్ సామాజిక న్యాయ పరిశోధనా కేంద్రం ప్రతిష్ఠాత్మకమైన అమలు కమిటీకి అర్డెంట్ సత్యసాయి స్కాలర్ నామినేట్ చేయబడింది. ప్రతిష్ఠాత్మకమైన కమిటీకి ఆయన నిస్వార్థ సహకారం మరియు నామినేట్ చేసినందుకు శిష్ట కరణం సంఘం గర్విస్తోంది.




మరో ఈవెంట్‌లో, ఒయాసిస్ వరల్డ్ రికార్డ్స్ రాయ్‌పూర్‌కు చెందిన శ్రీ శివమ్ అరుణ్ కుమార్ పట్నాయక్‌కు 15 ఆగస్టున న్యూఢిల్లీలో సామాజిక కార్యకర్తగా పనిచేసినందుకు ఇండియన్ ఐకాన్ అవార్డ్స్ 2022, సీజన్ 3ని అందజేస్తుంది.

## తిలక్ సప్త వేడుక

శ్రీమతి రాజ్ కుమారి పాత్రో స్థాపించిన పాఠశాల. నిజమైన శిష్టకర్ణం తత్వశాస్త్రాన్ని ఉదహరించారు, ఎందుకంటే పాఠశాల విద్యార్థుల కోసం వివిధ కార్యకలాపాల ద్వారా మన భారతీయ సంస్కృతిని పెర్కొనడానికి ఆమె భావజాలాన్ని ప్రతిబింబిస్తుంది. జూలై 23న బాలగంగాధర్ తిలక్ జయంతి ఇక్కడ ప్రారంభకులకు విద్యారంభ సంస్కారంగా జరుపుకుంటారు. పురాణగాథ శ్రీ లోకమాన్య బాలగంగాధర తిలక్‌కు నివాళులర్పించేందుకు వివిధ కార్యక్రమాలు మరియు కార్యక్రమాలతో వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించారు.




శ్లోక పఠనం, పాక శాస్త్రం (నిప్పులేని వంట), పుష్పాలంకరణ, థాలీ అలంకారం వేడుకల్లో భాగంగా జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలు గానం, నృత్యం, మైమ్ యాక్ట్, ప్రకటన మరియు ప్రసంగ పోటీ ద్వారా వక్తలను రూపొందించడం.

ఆగస్ట్ 1న భజన సంధ్యతో ముగింపు జరిగింది. ఈ కార్యకలాపాలు మన భారతీయ సంప్రదాయాలు సంస్కృతి మరియు విలువలను కాపాడే ప్రయత్నంతో ప్రతి విద్యార్థిలో మన సాంస్కృతిక వారసత్వాన్ని నింపుతాయి. ఈ వారం రోజుల పాటు జరిగిన కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ☺ పాల్గొన్నారు.



## కీ. శే. శ్రీమతి లీల కు 'ఫేస్ ఆఫ్ ద డికేడ్' పురస్కారం











మే 15 అంతర్జాతీయ కుటుంబ దినోత్సవం సందర్భంగా, శ్రీ రమేష్ పట్నాయక్ యొక్క చిన్న కుటుంబం మానవాళికి సేవ చేయడానికి చిన్న మార్గంలో సహకరించింది మరియు అందరికీ అంతర్జాతీయ కుటుంబ దినోత్సవ శుభాకాంక్షలు. ఆయన దివంగత భార్య శ్రీమతికి మరణానంతరం 'ఫేస్ ఆఫ్ ది డికేడ్' గౌరవాన్ని అందించినందుకు CGSKAకి వారు కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబానికి కేంద్ర బిందువుగా నిలిచిన బి. లీల. గౌరవనీయులైన CG ప్రభుత్వ పరిశ్రమలు & వాణిజ్య మంత్రి, శ్రీ కవాసి లఖ్మా ఈ సత్కారాన్ని అందజేసారు.



# సౌభ్రాతృత్వ పుట — ఛత్తీస్గఢ్

## హర్షోత్సవ్ 2022: మరికొందరి గుర్తింపు





చత్తీస్ ఘడ్ శిష్టకరణ సంఘం తమ మహిళా విభాగానికి సాధికారతను కల్పిస్తూ ఏప్రిల్ 22న ఉగాది సమ్మేళన్ సమరోహ్ లో 'ఆనంద్ మేళా' అనే కార్యక్రమంతో హర్షోత్సవ్ 22ను నిర్వహించింది.

ఈ సందర్భంగా శ్రీమతి సుజాత పట్నాయక్, శ్రీమతి రాజేశ్వరీ పాత్రో మ రియు శ్రీమతి ఎస్. ప్రతిభా పట్నాయక్ ల ను కుటుంబ సమస్యల సమయంలో ఊహించని జీవిత సవాళ్ళ ను ఎదుర్కోవ డానికి ప్రదర్శించిన వారి దృఢ సంకల్ప శక్తికి గుర్తింపుగా అత్యంత ప్రతిష్టాత్మక మైన బిరుదుతో 'శిష్ట ప్రబల నారి సమ్మాన్' అనే బిరుదుతో వారిని సిజిఎస్ కెఎ సత్కరించింది. సిజి ప్రభుత్వ పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖా మంత్రి శ్రీ కవాసి లఖ్మా ఈ ధైర్యవంతులైన మహిళలను సన్మానించారు.

ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో అంకితభావంతో మరియు విశ్వసనీయంగా సేవలందించిన వారి సభ్యులను సిజిఎస్ కెఎ కూడా సత్కరించింది.






# సౌభ్రాతృత్వ పుట — తమిళనాడు

## తిరువణ్ణామలైలో దైవ కార్యక్రమాలు

తమిళనాడులోని తిరువణ్ణామలై, చంద్రలింగం సమీపంలోని అరుణై సాయిబాబా ఆలయంలో 13-7-2022 తేదీలలో రుద్రహోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినందుకు శిష్టకరణం వ్యాపారవేత్తలు, ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళనాడు విశ్వభారత్ మీడియా చైర్మన్, శ్రీ బలివాడ రమేష్ మరియు విశాఖపట్నం నుండి ఎం. డి. శ్రీ బలివాడ కిషోర్‌లకు అభినందనలు.




# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## 'వనితా వేదిక'లో రోజువారీ వాట్సాప్ కార్యక్రమాలు

సోమవారం
ఈ రోజు కార్యక్రమం
" పాటలు "

మంగళవారం
ఈ రోజు కార్యక్రమం
"ముగ్గులు/ మెహేంది"

బుధవారం
ఈ రోజు కార్యక్రమం
"వంటలు"

గురువారం
నేటి కార్యక్రమాలు
ఆధ్యాత్మిక చర్చలు, పూజా విధానాలు.

శుక్రవారం
ఈ రోజు కార్యక్రమం
" గృహాలంకరణ "

శనివారం
ఈ రోజు కార్యక్రమం
" ఫాషన్ డిజైనింగ్ "

'వనితా వేదిక'లో ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ చాలా వినూత్నమైన రోజువారీ వాట్సాప్ ఈవెంట్లను రూపొందించింది. మన శిష్టకరణాల్లో చాలా మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఒకరితో ఒకరు బాగా సంభాషిస్తున్నారు. ఇది నిజంగా శక్తివంతం చేస్తుంది, ఈ కార్యక్రమం ద్వారా నైపుణ్యాలను అన్వేషించడం మరియు పంచుకోవడం లో చాలా సఫలీకృతం అయ్యింది.





# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## AIPSKA కళాతోరణం ద్వారా 'శిష్ట ఐడల్' గాన పోటీ






కళాతోరణం వేదికగా శిష్ట ఐడల్ కార్యక్రమం జులై 10వ తేదీ నుండి ప్రతి ఆదివారం నిర్వహించబడింది. మనమంతా ఎంతగానో ఎదురు చూసిన ఈ కార్యక్రమం అద్భుతంగా జరిగి విజయవంతమైంది.

**శిష్ట ఐడల్ మొదటి భాగం**

**Episode 1 –10th July'2022**

https://youtu.be/Mn9MPbv0JEg

యూట్యూబ్ ద్వారా విడుదల చేసిన మొదటి భాగం శ్రీమతి రాగచంద్రిక యొక్క వ్యాఖ్యానంతో ఆమె పాడిన "వేణుమాధవా" అనే పాటతో మొదలైంది. అఖిలభారత ప్రవాసన సృష్టికర్త అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ రమేష్ పట్నాయక్ గారు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ ఉమామహేశ్వరరావు గారు జనరల్ సెక్రెటరీ శ్రీ హరి మోహన్ పాత్ర గారు తమ తమ ఆశీస్సులను అందించగా ముందుగా తన చక్కని గళంతో ఇది "మల్లెల వేళయని" అనే పాటతో మన ముందుకు వచ్చింది చిరంజీవి జాహ్నవి. అటుపై బావి అనే చిత్రం నుంచి ఒక మంచి పాటతో శ్రీ భోగిల వెంకటేశ్వరరావు గారు, ఆకులో ఆకునై అంటూ శ్రీమతి రమా సత్య దేవి, గారు గోమాత ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రీ భోగిల వేణుగోపాలరావు గారు తమ తమ పాటలను వినిపించారు. తర్వాత సంతోషం చిత్రం నుంచి ఉష పాడిన పాటతో మన ముందుకు వచ్చింది సుదీప్తి బెహరా. సుశీలమ్మ పాట పాడవ రాధిక అంటూ పాడిన శ్రీమతి జే విజయ్ కుమారి గారు ఆ నల్లని వాడిని తలుచుకుంటూ శ్రీమతి రమణి గారు పాడి వినిపించారు. తన సున్నితమైన గళంతో శ్రీమతి ఆర్తి పట్నాయక్ లతా మంగేష్కర్ పాటను వినిపించారు. ఆ తర్వాత నిలువదే మది నిలవదే అంటూ శ్రీ జక్కువ వెంకట రాకేష్ పట్నాయక్ గారు అంటూ చిరంజీవి ఆరుష్ అద్భుతంగా పాడారు. ఈ భాగం సత్యం శివం సుందరమై శ్రీమతి నాగు మంత్రి కవిత గారి శ్రావ్యమైన గానంతో ముగిసింది.

**శిష్ట ఐడల్ రెండవ భాగం**

**Episode2 –17 th July'2022**

https://youtu.be/BYEqbslZbvs

రెండవ భాగాన్ని శ్రీమతి రాగచంద్రిక జయదేవుల అష్టపదితో ప్రారంభించారు. శ్రీ చౌదరి ప్రసాద్ గారు తన మాటలతో పాటలతో అలరించారు. కార్యక్రమంలో ముందుగా పాల్గొన్నవారు శ్రీమతి భారతి పాత్ర గారు అల్కా యాగ్నిక్ గానం చేసిన ఒక హిందీ పాటతో మొదలుపెట్టారు. తర్వాత శ్రీమతి గౌరీ పూజ శ్రీ తన మధురమైన గళం తో గుణ సినిమాలోని కమ్మని నీ ప్రేమలేఖలే అంటూ తన స్వరాన్ని వినిపించారు. గోరింక గూటిలో బోటనీ క్లాస్ అంటూ శ్రీ గౌరీ ప్రసాద్ గారు, లతా మంగేష్కర్ గానంతో శ్రీమతి బెహరా ప్రేమ్యారి గారు, దేశభక్తి గీతంతో శ్రీమతి మంత్రి సత్య కవిత గారు శ్రోతలను అలరించారు. మౌనంగానే ఎదగాలి అంటూ శ్రీమతి పల్లవి పట్నాయక్ గారు, వినిపించని రాగాలే పాటతో శ్రీమతి వీణా వాణి గారు తమ పాటలను వినిపించారు. కిషోర్ కుమార్ గారు పాడిన ఒక హిందీ పాట తో డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్ గారు తన గళాన్ని వినిపించగా చివరిగా రాధకు నీవేర ప్రాణం అంటూ శ్రీమతి సౌభాగ్యమాలు గారు తమ మధురమైన గానాన్ని వినిపించారు.

**శిష్ట ఐడల్ మూడవ భాగం**

**Episode 3–24th July'2022**

https://youtu.be/g6F-FWkAoWw

ఆనతినీయరాహరా అంటూ శ్రీమతి రాగచంద్రిక ఆ శివుని ఆశీస్సులు కోరుకుంటూ ఈ భాగాన్ని ప్రారంభించారు. శ్రీ చౌదరి ప్రసాద్ గారు మరొక్కసారి ఒక తెలుగు పాటతో ప్రేక్షకుల ముందుకి వచ్చారు. శ్రీ మోహన్ పట్నాయక్ గారు రాయపూర్ నుంచి మాట్లాడుతూ కార్యక్రమం యొక్క విశిష్టత ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించవలసిన ఆవశ్యకత తెలుపుతూ మాట్లాడి ఒక మంచి గానం ఆలపించారు. ముందుగా శ్రీ పోలు మహంతి వెంకటేష్ పట్నాయక్ గారు ఏక్ ప్యార్ క నగ్మా హై అంటూ పాడగా జగదానందకారకం అంటూ తన మధుర గానాన్ని వినిపించింది శ్రీమతి సాయి అంబిక. అటుపై శ్రీమతి లతా మంగేష్కర్ గారు పాడిన ఒక హిందీ పాటతో శ్రీమతి సరోజినీ పట్నాయక్ గారు, ఘనాఘన సుందరా అంటూ శ్రీ బలివాడ వేణుగోపాలరావు గారు శ్రోతల్ని అలరించారు. శ్రీమతి వందన ఆదివిష్ణు మరొక్కసారి ఏక్ ప్యార్ క నగ్మా అంటూ తన మధురమైన గళాన్ని వినిపించారు. తర్వాత శ్రీమతి కుప్పిలి వనజ లతా మంగేష్కర్ గారి గానాన్ని, శ్రీ పక్కి నరేష్ పట్నాయక్ గారు ముఖేష్కర్ పాడిన పాటని, శ్రీమతి బలివాడు కాంచనమాలు గారు దివి నుంచి భువికి దిగివచ్చే అనే పాటని వినిపించారు. తర్వాత ఏదివిలో విరిసిన పారిజాతమో అంటూ బలివాడ రామానంద్ గారు, శ్రీమతి శ్రేయ ఘోషల్ పాడిన బర్ఫీ సినిమాలోని పాటతో చిరంజీవి రుద్రాన్ష్ ప్రేక్షకుల ముందుకి వచ్చారు. చివరిగా కుమారి సాలూరి ప్రవల్లిక అమ్మపై ఒక మధురమైన పాట పాడగా, శ్రీ శైలేంద్రరావు పంజాబీ పాటతో ముగించారు.




SISTA IDOL" songs finale shall be conducted on 31.7.2022, at 6.00 pm. This programme will go online. Link will be provided in time.
Please view this live programme with your family members, enjoy the programme and encourage the singers. Our aim is to provide a platform to our singers to exhibit their talents.

[HARIMOHAN PATRO]
GENERAL SECRETARY

జులై 31, 2022న జరిగే గ్రాండ్ ఫినాలే ఈవెంట్ యొక్క వివరాలు 'లేఖ' యొక్క తదుపరి సంచికలో కవర్ చేయబడతాయి. !

వేచి ఉండండి...............

- వందన ఆదివిష్ణు సంకలనం

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## కవి సత్కారం




30 జులై నాడు మూర్తి ఆడిటోరియాయం,ఆంధ్ర విశ్వవిద్యాలయం లి జరిగిన మహాభారత అవతరణ సహస్రాబ్ది,నన్నయ్య సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో కవి సత్కారం అందుకున్నశ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ .వారికి అభినందనలు-కలం స్నేహితులు.

## శ్రీకాకుళం జిల్లా, పట్టణ సంఘాల చే సత్కారం



మన సామాజిక వర్గం లో సేవలుచేసిన వారిని గుర్తించి శిష్ట కరణం ప్రముఖులు ను రెడ్ క్రాస్ చైర్మన్ శ్రీ జగన్మోహన్ రావు ఆంధ్రప్రదేశ్ శిష్ట కరణం అధ్యక్షులు శ్రీపోలుమహంతి ఉమామహేశ్వరరావు, శ్రీ డబ్బీరు వాసు, శ్రీ బలివాడ మల్లేశ్వరరావు గారు మరియు తదితర ప్రముఖులు సమక్షంలో కలం స్నేహితులు శ్రీ బలివాడ సత్యారావు ని సేవలకు గుర్తింపు గా సన్మానం చేయడం జరిగింది.

శ్రీ బలివాడ సత్యారావు గారికి అభినందనలు.

## చిత్రకవితలు







1) వెనవి సెలవలు తరువాత స్కూల్ కి వెళుతున్న బాలలు (6/7/22). 2) గురు పౌర్ణమి పర్వదినం సందర్భముగా (13/7/22). 3) తల్లి పనిచేస్తుండగా వర్షాలు ఓ తడవకుండా ఉండటానికి గొడుగు పెట్టి సన్నివేశం. 4 ) కెమెరా అబద్ధము -కానీ సంతోషము నిజం అని హృదయానికి హత్తుకునే సన్నివేశం లో 40 శిష్టకరణ కవులు కవితలు రాశారు. కార్యక్రమం శ్రీ కరకవలస గౌరీశంకర్ పర్యవేక్షణ లో జరిగింది.







## విశ్వభారత్ దిన పత్రిక లో కలం స్నేహితుల రచనలు

మన కలంస్నేహితులు-కళావేదిక సభ్యులందరూ సాహితీకారులన్న విషయం తెలిసినదే.. కవితలు, కథలు, మినీకథలు, గేయాలు, జోకులు లాంటివెన్నో రాసే దిట్టలే అన్నది అందరికి తెలిసిన విషయమే..అయితే మీ రచనలు మల్టీకలర్ లో జాతీయ,అంతర్జాతీయ మరియు స్థానిక వార్తలతో ప్రతిరోజూ వెలువడుతున్న ఒక ప్రముఖ దినపత్రిక "విశ్వభారత్ " కు పంపించండి..వారు చక్కని బొమ్మలతో మీ రచనను ప్రచురిస్తారు..మీరచన స్వంతమేనని..ఎక్కడా




ఇంతవరకు చురింపబడలేదని తెలుపుతూ ఈమెయిల్ లో పంపించండి... అందరూ ఈ దినపత్రికలో తమ రచనలు పబ్లిష్ అయేలా చూడండి..




అయితే దినపత్రిక కాబట్టి పారితోషికం ఉండకపోవచ్చును..కానీ చాలామంది పాఠకులు మీ రచనను చదువుతారు. త్వరపడండి.

-సదాశివుని లక్ష్మణరావు

## వార్త దినపత్రిక కు శుభాకాంక్షలు




వార్త దినపత్రిక 26 వ వార్షికోత్సవము సందర్భముగా కలం స్నేహితుల బృందం అడ్మిన్స్ బృందం తరువున శుభాకాంక్షలు తెలిపారు.

# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | హరిష్ |
| ఇంటిపేరు | మంగాపురం |
| తండ్రి పేరు | ఎం విజయ కుమార్ |
| గోత్రం | అత్రి |
| పుట్టిన తేది | 1-Mar-1992 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి సిస్కో సిస్టమ్స్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | మంచి కుటుంబ నేపథ్యం |

| | |
|---|---|
| పేరు | కార్తీక్ |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | స్వర్గీయ పి.పరమేశ్వరరావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 6-Mar-1992 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5'10" |
| రంగు | మంచి తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి శాశ్వత, న్యూయార్క్, యుఎస్ఏ |
| పనిచేసే స్థలం | USA |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | 5 "5 ', బి.టెక్ & పైన, |

| | |
|---|---|
| పేరు | సంజయ్ |
| ఇంటిపేరు | నాగుమంత్రి |
| తండ్రి పేరు | ఎస్.వి.ఎల్.కామేశ్వరరావు |
| గోత్రం | అంగీరస |
| పుట్టిన తేది | 17-Sep-1989 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి బ్రాండిక్స్ అపెరల్ ఇండియా ప్రైవేట్ |
| పనిచేసే స్థలం | అచ్యుతపురం |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | డిగ్రీ & పైన, పాన్-ఇండియా, స్నేహపూర్వక |



| | |
|---|---|
| పేరు | సాహితి పట్నాయక్ |
| ఇంటిపేరు | అరసాడ |
| తండ్రి పేరు | ఎ.శివప్రసాద్ |
| గోత్రం | మౌద్గల్య |
| పుట్టిన తేది | 16-Nov-1995 |
| నక్షత్రం | ఉత్తరాషాడ |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.COM |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్ |

| | |
|---|---|
| పేరు | సునంద |
| ఇంటిపేరు | వీణం |
| తండ్రి పేరు | స్వర్గీయ వి.విజయ్ కుమార్ |
| గోత్రం | |
| పుట్టిన తేది | 13-Jan-1997 |
| నక్షత్రం | పూర్వాభద్ర |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MA |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్, ప్రభుత్వ ఉద్యోగులు |

| | |
|---|---|
| పేరు | భార్గవి |
| ఇంటిపేరు | మణిపాత్రో |
| తండ్రి పేరు | బి.ఎం.పాత్రో - హైకోర్టు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 28-Apr-1997 |
| నక్షత్రం | పూర్వాషాడ |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | M.SC |
| ప్రాధాన్యత | హైదరాబాద్ బెంగళూరు B.TECH, సాఫ్ట్వేర్ |

| | |
|---|---|
| పేరు | దివ్య హారిక |
| ఇంటిపేరు | బలివాడ |
| తండ్రి పేరు | బలివాడ రామకృష్ణ |
| గోత్రం | షాండిల్య |
| పుట్టిన తేది | 1-Feb-1998 |
| నక్షత్రం | ఉత్తరాభద్ర |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి స్టార్ గ్రూపులు |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | నిహారిక |
| ఇంటిపేరు | కుప్పిలి |
| తండ్రి పేరు | కె.చద్రేకర్ |
| గోత్రం | లొలిశ |
| పుట్టిన తేది | 18-Jul-1994 |
| నక్షత్రం | అనూరాధ |
| ఎత్తు | 5' 5" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రై. ఉద్యోగి మౌరిటెక్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | BTECH; |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ...*

# సౌందర్యమస్తు

## దశమంతరావు శిల్ప ప్రదర్శించిన భిన్న సంస్కృతుల సమాహారం


ఆంధ్ర భారతీయ సంస్కృతి


గుజరాతి పరంపర


బెంగాలీ శైలి


మరాఠీ నవరీ


పటియాల సల్వార్

లేఖ శ్రీమతి పి. శిల్ప యొక్క వైవిధ్యమైన వస్త్రాలంకరణలను ప్రదర్శించుటకు ఎంతో సంతోషిస్తుంది. శిల్ప ఖరగ్పూర్ కు చెందిన శ్రీ దశమంతరావు కేఎస్ మహంతి మరియు శ్రీమతి అనురాధా గార్ల ద్వితీయ పుత్రిక. చిన్నతనం నుంచి వివిధ వస్త్రాలంకరణలపై ఆసక్తి ఉన్న శిల్పను ఆమె తల్లి ఎంతో ప్రోత్సహించారు. ఈ మధ్యనే తనకు శ్రీ పి సైలేంద్రరావుతో వివాహం జరిగింది. ప్రస్తుతం వీరు ఢిల్లీలో ఉంటున్నారు.


సిక్కిం


మేఖలాచాదర్


ఫిరాన్


పటియాల సల్వార్


లంగా వోణి


పట్టు చీర


లంగా వోణి గౌను


రెట్రో


గరారా సహారా


చనియా చోళి

# ప్రతిభాస్థలి

## ముంబై నుండి చి. రోహిత్ కుప్పిలి యొక్క చిత్రాలు




చి. రోహిత్ కుప్పిలి, 7 సంవత్సరాల వయస్సు గల ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ నుండి 2వ తరగతి చదువుతున్నాడు. శ్రీ విజయ్ సారథి కుప్పిలి మరియు శ్రీమతి. ఉష ల ముద్దుల తనయుడు. అతని తాతయ్యలు శ్రీ మోహన్ రావు కుప్పిలి & శ్రీమతి. పూణేకి చెందిన శశిరేఖ. అతని తల్లితండ్రులు శ్రీమతి. వైజాగ్‌కు చెందిన పొత్తునూరు సుధా రామా & దివంగత శ్రీ పివిఎన్ పట్నాయక్. అతనికి 7వ తరగతి చదువుతున్న అక్క రోషిణి ఉంది. చి. రోహిత్ చిత్రలేఖనం పెయింటింగ్‌లు, స్కెచింగ్, క్రాఫ్ట్‌లను ఇష్టపడతాడు. అతను క్రికెట్, ప్రకృతి ప్రేమికుడు, తోటపని, పెంపుడు జంతువుల ప్రేమికుడు మరియు కార్లను కూడా ఇష్టపడతాడు. అతనికి క్రాస్‌వర్డ్స్ స్టోర్ మరియు లైబ్రరీలో పుస్తకాలు చదవడం అంటే చాలా ఇష్టం. అతని ఇష్టమైన పుస్తకాలు సుధా మూర్తి మరియు జెరోనిమో స్టిల్టన్. అతను ప్రపంచాన్ని పర్యటించడానికి మరియు అన్వేషించడానికి ఇష్టపడతాడు. కళను కొనసాగించాలనేది అతని కల మరియు రక్షణ సేవల్లో చేరడం ద్వారా దేశానికి సేవ చేయాలనే కోరిక.









## USA కి చెందిన సందీప్ నుండి ప్రత్యేక కళ



'లేఖ'లో శ్రీ సందీప్ పి తన భార్య శ్రీమతి స్వప్న మరియు కుమార్తె కనికతో కలిసి USAలోని వర్జీనియాలో నివసిస్తున్నారు. అతని విల్లాలో గోడ కుడ్యచిత్రాలు వంటి అతని కొన్ని రచనలు లేఖ యొక్క మునుపటి సంచికలలో ఒకదానిలో ప్రదర్శించబడ్డాయి, ఇప్పుడు మనం ఇతర కళలను చూద్దాం. అతని కళ ఒక వినోద అభిరుచిగా ప్రారంభమైంది, కొంతమంది స్నేహితులు కూడా "మేము ఒక ఇంటిని కొనుగోలు చేసిన తర్వాత, మా గదిలో ప్రదర్శించబడే మీ కళను ఉపయోగిస్తాము" అని అతనిని ప్రోత్సహించారు! అలా నాకు తెలియని కళాఖండం వెలుగులోకి వచ్చింది. అతను ఇలా అంటాడు, "నేను కాన్వాస్‌పై పెన్సిల్ స్కెచింగ్ మరియు యాక్రిలిక్ పెయింటింగ్‌ను ఉపయోగించిన నా కళారూపం స్వీయ-బోధన. నా అనేక కళాఖండాలు ఇప్పటికే మంచి స్నేహితులకు బహుమతిగా ఇవ్వబడ్డాయి. అతను మాస్టర్స్ కోసం USA వెళ్లి ప్రస్తుతం IT పరిశ్రమలో ఫార్చ్యూన్ 500 కంపెనీకి క్లౌడ్ డేటా ఇంజనీర్‌గా 12 సంవత్సరాల నుండి పని చేస్తున్నాడు. అతను S/O శ్రీ ప్రభాకర్ పి మరియు శ్రీమతి. హైదరాబాద్‌కు చెందిన క్రొవ్విడి సుబ్బలక్ష్మి.















# భువన కరణం

## సాహితీమూర్తులతో నా అనుభవాలు - నాల్గవ భాగం

**ప్రముఖ రచయిత్రి శ్రీమతి మాలతీ చందూర్ గారితో నా సాహిత్య మజిలీ**

ఆమె ఒక సాహిత్య విజ్ఞాన సర్వస్వం., కథా, నవలా రచయిత్రి. తెలుగులో ప్రథమ మహిళా కాలమిష్టు ఆంధ్రప్రభలో "ప్రమాదావనం" శీర్షికతోఆంధ్రదేశంలో అన్ని వర్గాల ప్రజల అభిమానం చూరగొన్నారు. 150 కథలు, 31 నవలలు, అసంఖ్యాకమైన వ్యాసాలు, అనువాదాలు చేసిన మాలతీ చందూర్ గారు సాహిత్య అకాడమీ బహుమతిని కూడా సొంతం చేసుకున్నారు. ఒకవిధంగా ఆమె ఒక్ నడిచే విజ్ఞాన సర్వస్వం . ఈమె పుట్టింది నూజివీడులో, జీవితమంతా మద్రాసులో. భర్త శ్రీ యన్ ఆర్ చందూర్, "జగతి" పత్రిక వ్యవస్థాపకులు.

ఈమెను 1998 లో కలుసుకొనే అవకాశం కల్గింది. మా సంస్థ సహృదయసాహితి నెలకొల్పిన మహాకవి గురజాడ అవార్డ్ స్వీకరించడానికి భర్తతో కలిసి విశాఖ వచ్చారు. 1998 సెప్టెంబర్ 20 న రైల్వే స్టేషన్లో స్వాగతించాము. ఆమెకు గురజాడ అవార్డ్ 21-9-1998 న అనగా గురజాడ జయంతి రోజున కళాభారతిలో జరిగిన సభలో ప్రదానం చేశాము. ఆమె ప్రసంగంలో "తెలుగు సాహిత్యంలో స్త్రీలను గురించిన రచనలు చేసినవారిలో గురజాడ, కందుకూరి, చలం ముఖ్యులు" అన్నారు . "రచయితలు కల్పనలతో రచనలు చేయడం నేలవిడిచి సాము చేయడమే" అని హెచ్చరించారు.

మాలతీ చందూర్ గారితో కలిసి మరొక మహా రచయిత్రి శ్రీమతి ద్వివేదుల విశాలాక్షి గారింటికి లాసన్స్ బే కోలనికి వెళ్ళి కలిసాము. ఆమె అమూల్యమైన తన రచనలు కొన్ని నాకు ఇచ్చారు. ఆమె గురజాడ అవార్డ్ కార్యక్రమానికి కూడా వచ్చారు భర్త డి యస్ రావు గారితో.

ఆతర్వాత విశాఖలో మా పరిశ్రమ బి హచ్ పి వి కి తీసుకువెళ్ళి అక్కడి లేడీస్ క్లబ్ వారిని ఉద్దేశించి ప్రసంగించారు, ఆమెను ఉచితరీతిన సత్కరించారు. బి హచ్ పి వి పరిశ్రమలో అన్ని విభాగాలు ఆమె దర్శించారు , నేను పనిచేస్తున్న లేబరేటరీ కూడా చూశారు , విశాఖలో డాక్టర్ వి యస్ కృష్ణా కాలేజీలో ఆ మర్నాడు ఒక కార్యక్రమానికి వచ్చి , ఆ దగ్గర్లో ఉన్న మా ఇంటికి కూడా వచ్చారు . ఆమెకు టిఫిన్ చేయమంటే పొట్లం కట్టిస్తే ట్రైన్లో తింటాము అన్నారు. ఆమెకు మా శ్రీమతి తరిణిలత బట్టలు కూడా పెట్టేరు. ఈ విషయాలు అన్ని యన్ ఆర్ చందూర్ గారి పత్రిక "జగతి" లో ప్రచురించారు. ఆ తర్వాత 2000 సంవత్సరంలో ఆఫీస్ పనిమీద తిరుచినాపల్లి వెళ్ళి తిరుగు ప్రయాణంలో మద్రాస్ లో మాలతీచందూర్ గారింటికి వెళ్ళేను. ఆ ఉదయం ఆమె టిఫిన్ దిబ్బరొట్టెలు పెట్టేరు. నాకివి ఇష్టం లేదంటే, మాలతి పెట్టింది తినాల్సిందే అని గదమాయించారు. అదీ ఆమె ఆప్యాయత. ఈ మహా రచయిత్రి 21 సెప్టెంబర్ 2013 న కన్ను మూశారు.

*- శేఖరమంత్రి ప్రభాకర్*

## కీ. శే. డబ్బీరు రమాకాంతరావు శతజయంతి – సంస్మరణ



ఉత్తరాంధ్ర తొలినుండి కళాకారుల నిలయం. అందులోనూ విశాఖపట్నం నాటకానికి అనాదిగా పెద్ద పీట వేసింది. మరీ ముఖ్యంగా విజయనగర సంస్థానం, బొబ్బిలి సంస్థానం కళాపోషణలో ముందున్నాయి. విశాఖపట్నంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నాటక శాఖ ఏర్పడడం కూడా నాటకానికి గొప్ప ప్రోత్సాహమిచ్చింది.

అటువంటి చైతన్యవంతమైన నేపథ్యంలోంచి ఎదిగి వచ్చి, తెలుగు నాటకరంగానికి ఎనలేని గౌరవం తెచ్చిన గొప్పనటుడు డబ్బీరు రమాకాంతరావు. ఆయన ఈ రోజు జీవించిలేరు. కానీ ఆయన నటించిన పాత్రలు, నిర్వహించిన సంస్థలు, నెలకొల్పిన సంప్రదాయాలు, రూపుదిద్దిన శిష్యగణం తెలుగు నాటకరంగాన్ని వెలిగిస్తూనే ఉన్నారు.

శ్రీకాకుళం జిల్లా బసివాడ గ్రామంలో 24-11-1921 న డబ్బీరు నారాయణమ్మ, బలరాం పట్నాయక్ గార్ల అదృష్టవశాత్తూ రమాకాంతరావు జన్మించారు. ఆ రోజు నాగచతుర్థి పండగ కూడా. వారిప్రాథమిక విద్య ఆముదాలవలసలో మాధ్యమిక విద్య సి.బి. ఎం. హైస్కూల్ లో సాగింది. మిసెస్ ఎవిఎన్ కళాశాలలోకూడావారు చదువుకున్నారు. శ్రీకాకుళంలో ఉపాధ్యాయ శిక్షణ అయ్యాక, కొంతకాలం ఉపాధ్యాయుడుగా, ఆ తరువాత పదాతి దళంలో హవల్దార్ క్లార్క్ గా, మరి కొంతకాలం నావికా దళంలోపనిచేసి, చివరకు ఉపాధ్యాయుడుగా స్థిరపడ్డారు. వారి తల్లిదండ్రులు మంచి గాయకులు, నటులు, మృదంగ విద్వాంసులు. అదే రమాకాంత రావు గారిలోనూ వికసించింది. ఒక్క మనిషి జీవితాన్ని ఒక్కో సంఘటన ఎంతో ప్రభావితం చేస్తుంది. 1927 లో నరసన్నపేటలో రంగమార్తాండ కపిలవాయి రామనాథశాస్త్రి, రామతిలకం వంటి మేటి నటీనటుల తో రామదాసు నాటకం జరుగుతున్నప్పుడు రఘురామ పాత్ర నటించే బాలుడు రాలేదు. అప్పుడు రఘురాముడు పాత్ర నటించే అవకాశం రమాకాంత రావు నే వరించింది.

ఆరేళ్ల వయసులో ఎంతో అద్భుతంగా నటించడం, మహనీయులందరూ ఆశీర్వదించడం జరిగిపోయాయి. తొమ్మిదో ఏట కృష్ణాపురంలో వాళ్ల నాన్నగారి ఆధ్వర్యంలో నక్షత్రకుడిగా మెరిసారు బాల రమాకాంత్. పదహారో ఏట వంకాయల శ్రీరామమూర్తి గారి శ్రీకృష్ణతులాభారంలో నళిని, రుక్మిణి పాత్రలతో రంగస్థలానికే కొత్త వెలుగు నిచ్చారు ఆయన. రమాకాంతరావు గారి నాటకరంగ సేవ త్రివేణీ సంగమం లాంటిది. అది మూడు మహానదుల్లా ప్రవహించింది.

మొదటిది ఆయన గొప్పనటుడు. సత్యభామ, చింతామణి వంటి స్త్రీ పాత్రలు, కర్ణుడు, ధర్మరాజు, దుర్యోధనుడు, ఆంజనేయుడు వంటి పురుష పాత్రల్ని పోషించి ప్రజల ప్రశంసలందుకొన్న నట సవ్యసాచి. ఇక రెండోది బరంపురం, జి. మాడుగుల, మునగపాక, యలమంచిలి మొదలైన అనేక ఊళ్లలో ఏభైకి పైగా ఎమెచ్యూర్ నాటక సంఘాలను ఏర్పరచి నాటకాన్ని బ్రతికించిన నాటక తపస్వి. మరి మూడోది... ఉపాధ్యాయుడిగా తాను పని చేసిన ప్రతి పాఠశాలలో పిల్లల చేత ఏక పాత్రల్ని నాటకాల్ని ప్రదర్శింపజేసి వందలాదిమంది నటుల్ని తయారుచేసిన నాటక గురువు. వీటన్నిటితో పాటుగా ఆయన మంచి మేకప్ మేన్ కూడా. కాకినాడ లో ఉన్నఈనాటి ప్రసిద్ధ నటుడు, మేకప్ మేన్ గా పేరొందిన ఉమాశంకర్ గారికి పెదనాన్న కూడా! రమాకాంతరావు గారికి విశాఖపట్నంలో 1971 జనవరి 27 న ఘనమైన గౌరవ సన్మానం కూడా జరిగింది. గత ఏడాది ఆయన శతజయంతి. నటుడు, నాటక సంస్థల స్థాపకుడు, నిర్వాహకుడు, నడుస్తున్న నట శిక్షణాలయం వంటి డబ్బీరు రమాకాంత రావు గారు జన్మించి నూరేళ్లయ్యింది. కరోనా కాలం వల్ల అప్పుడు ఆ కార్యక్రమం చేయలేక పోయినా, కనీసం ఇప్పుడైనా ఆంధ్రప్రదేశ్ లో ఎక్కడో ఒక్కచోటనైనా, ఆయన శతజయంతి సభ చిన్నగానైనా జరపడం మనం ఆ మహనీయుడికి ఇచ్చే అసలైన నివాళి. అది మన ధర్మం. మన కర్తవ్యం.

నాటకం వర్ధిల్లాలి.

తెలుగునాటకం గొప్పగా వర్ధిల్లాలి.

ప్రేమతో... సదా మీ

*- వాడ్రేవు సుందర్రావు*

*తణుకు.*

# మన సాంప్రదాయ సంపద

## భగవద్గీత 18 వాక్యాల్లో

'గీతామృతం యొక్క 18 అధ్యాయాలు' యొక్క అనువాదాలను తన పరిమిత జ్ఞానం ద్వారా ఒకే వాక్యంలో పంచుకోవడానికి ఎవరిదో ఒక ప్రయత్నం.

1. దురాలోచనే జీవితంలో సమస్యలకు కారణం.
2. సరియైన జ్ఞానమే సమస్యలకు పరిష్కారమార్గం.
3. ప్రగతికి, పురోగతికి స్వార్థరహితమే సుగమనం.
4. ప్రతిక్రియకు ప్రార్థనే ప్రక్రియ.
5. స్వాహంకారాన్ని పరిత్యజించి అనంతమైన ఆనందాన్ని ఆస్వాదించు.
6. ప్రతిదినం ఉత్తమ ఆవిష్కరణకై ప్రయత్నించు.
7. నీ పరిజ్ఞానాన్ని జీవితంలో అన్వయించు.
8. నీ స్థాయిని ఎప్పుడూ ఉన్నత స్థానంలో ఉంచు.
9. నీ కు ప్రాప్తించిన అనుగ్రహానికి విలువనియ్యి.




10. నీ నలువైపులా వ్యాపించిన దైవత్వాన్ని దర్శించు.
11. సత్యాన్వేషణను పరిశోధించు.
12. నీ మేధస్సును ఉన్నతస్థాయికి పెంచు.
13. మాయనువీడి దైవత్వాన్ని చేరు.
14. నీకు తోచిన జీవనవిధానాన్ని అలవరచుకో.
15. దైవత్వానికి ప్రాధాన్యతనివ్వు.
16. నీ మంచితనమే నీకు శ్రీరామరక్ష.
17. శక్తివంతమైన ఆనందాన్ని అన్వయించుకో.
18. నీ ఆత్మను ఆ పరమాత్మలో లీనం చేసుకో.

## అహంకారము



గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.

ఆధ్యాత్మిక జ్ఞానానికి అతి పెద్ద అవరోధం అహంకారము. అహాన్ని వదులుకోవాలి అంటే, చాలా ఆంతరముఖ అవగాహన మరియు సరియైన స్వయంవిశ్లేషణ, అవసరము. ఇవి లేకుండా సాధకుడు సార్వత్రిక చైతన్యాన్ని సాధించలేడు. సాధారణ జీవి యొక్క స్పృహ అహంచే పరిమితం చేయబడింది. అహం ప్రధానంగా తన వ్యక్తిత్వం గురించి ఒక సాధకకుడు కలిగి ఉన్న వివిధ మూలాధారాల నుండి వస్తుంది. నిజమైన ఆత్మ వ్యక్తిత్వానికి భిన్నంగా ఉంటుంది. వ్యక్తి తన గురించి వివిధ భిన్న భావాలతో ఉంటాడు. విద్యార్థి, ఉపాధ్యాయుడు, పెద్ద అన్న, తల్లి, తండ్రి, అధికారి, ఉద్యోగి, ఇంజనీర్, డాక్టర్ మరియు భిన్నమైన అహంకార మూలాధారాలతో ఉంటాడు.. ఈ నమూనాలు అతడు పోషించే సామాజిక పాత్రల నమూనాలు. ఈ నమూనాలు వాస్తవాన్ని వాస్తవముగా చూడటానికి అడ్డుకుంటాయి. ఈ నమూనాలు షరతులతో కూడిన ప్రతిస్పందనను రూపొందించడానికి ప్రతికూలిస్తాయి. ఇది మనం నిజంగా ఎవరో తెలుసుకోకుండా నిరోధించబడుతుంది.

గ్రంథాలు మన లౌకిక ప్రవృత్తి నుండి విముక్తి పొంది, మన స్వయం సర్వోత్కృష్టమైన వాస్తవికతని చూడటానికి ప్రోత్సహిస్తాయి. ప్రాపంచిక ప్రవృత్తి ఈ జీవితానికి పరిమితం చేయబడింది మరియు తరువాతి జీవితంలో మనకు భిన్నమైన ప్రవృత్తి లభిస్తుంది, ఈ వాస్తవాన్ని మరచిపోతున్నాము. ప్రాపంచిక ప్రవృత్తి వాస్తవము కాదు. అహం అనేది వ్యక్తిత్వాన్ని వాస్తవంగా భావించేలా చేస్తుంది. ఆత్మ కేవలం కర్మను పాలిస్తూ ఒక జీవితం నుండి మరొక జీవితానికి వెళుతుంది. ఈ వాస్తవాన్ని మనం చూడాలి. మనం మన వ్యక్తిత్వానికి భిన్నంగా ఉన్నామని, మనం మారని ఆత్మ యొక్క అభివ్యక్తి అని చూడటము సాధన చేయాలి. ఆధ్యాత్మిక ప్రయాణంలో, తమ గురించి తాముగా ఏర్పడిన అభిప్రాయాలను కోల్పోవడం, చాలా కష్టమైన భాగం. చిత్తముని జాగ్రత్తగా ఉపయోగించుకొని వ్యక్తిత్వం యొక్క ఈ పాతుకుపోయిన నమూనాలను గుర్తించి, వాటిని దాటి ఆత్మ యొక్క ప్రాపంచిక అవగాహన దాటి వెళ్లాలి. దీన్ని చూసినప్పుడు మనం ఇక పరిమితులం కాదు. ప్రతి ఒక్కరిలో ఆత్మను చూస్తాం. మనం మనలని ఇతర జీవుల నుండి భిన్నముగా చూడము. ఒకరు ఈ స్థితికి చేరుకున్నప్పుడు వారు తమను తాముగా చూస్తారు మరియు ఆత్మ ప్రతిచోటా నిరంతరం ప్రదర్శించబడి ఉన్నట్లు చూస్తారు. మరియు జీవితాన్ని ఒక మృదువైన ప్రవాహంగా చూస్తారు. వారు దేనినీ నియంత్రించాల్సిన అవసరం లేదు.

ఆధ్యాత్మిక సాక్షాత్కార ప్రక్రియ అహంను వదిలివేయడాన్ని సూచించడానికి, సన్యాసులు సాధారణంగా వారి స్వంత పేర్లను వదలుతారు. ఈ విధముగా వారి వ్యక్తిత్వం విడిచిపెట్టేసినట్లు సూచిస్తారు. వారు ఆత్మ సంగ్రహించినట్లు సూచించే కొత్త సాధారణ పేరును తీసుకుంటారు. ఎవరైనా పేరు మార్చుకున్నా లేకున్నా, పరిమిత గుర్తింపులతో ఉన్న అహాన్ని పూర్తిగా వదిలివేయడం ఆత్మ సాక్షాత్కారంపొందడానికి చేయవలసిన కష్టమైన ప్రక్రియ.

# ఐక్యవేదిక విశేషాలు

## రూపాంతరము చెందుతున్న ఐక్యవేదిక

చివరి సారి శిష్టకరణం ఐక్యవేదిక నిర్వహించిన ఆన్లైన్ సమావేశం 2022 మార్చి 26న జరిగింది.

4 నెలల నుంచి ఆన్ లైన్ సమావేశాలు లేనప్పటికీ, ఐక్యవేదిక సభ్యులు, ముఖ్యంగా శ్రీ నరేష్ మరియు శ్రీ నరసింహారావులు క్షేత్రస్థాయిలో చాలా చురుకుగా పని చేస్తున్నారు. కుల పెద్దలను కలుసుకుంటున్నారు, మరియు వివిధ కార్యక్రమాలలో, ముఖ్యంగా గత నెలలో విశాఖపట్నంలో జరిగిన ఎన్నికల సమావేశంలో పాల్గొంటున్నారు.

అదే సమయంలో, ఇతర సభ్యులు 'లేఖ', వెబ్ సైట్, సోషల్ మీడియా ఉనికి, మరియు వివాహ వేదిక వంటి వారి ఇతర కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగేలా చూసుకుంటున్నారు.

సుదూర జ్ఞాపకంగా మారిన మహమ్మారితో, ఐక్యవేదిక యొక్క దృష్టి మరింత భౌతిక కార్యకలాపాలపై మళ్లింది. ఐక్యవేదిక బృందం నుండి రాబోయే నెలల్లో అనేక కార్యక్రమాలను ఆశించవచ్చు.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org
https://skiv.online/VivahaVedika
https://www.facebook.com/sistakaranam.community
https://www.instagram.com/sistakaranamikyavedika/
https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**


చంద్రబాబు జేవీ
80748 00939

**ప్రచురణ కర్త**


నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533

**ఉప ప్రచురణ కర్త**


వందన ఆదివిష్ణు
80560 18566

**సహ సంపాదకులు**


చంద్రమౌళి డబ్బీరు
70139 42649


అవిలాల శ్రీధర్
70757 35811


రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**


సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**CORRESPONDENTS**


నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625


నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448


అనంత ప్రసాద్ డొంకాడ
తెలంగాణ
99634 36716


నారాయణరావు మోటూరి
తెలంగాణ
93462 50304


సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468


సత్యారావు బలివాడ
కలం స్నేహితులు
99633 44957


గౌరీప్రసాద్ కరకవలస
కలం స్నేహితులు
98930 31580


బాల గంగాధర్ మంత్రి
పశ్చిమ బెంగాల్
90467 86101


మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580


శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400


ఆర్తి పట్నాయక్
ఛత్తీస్ గఢ్
83191 11213

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపోలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టి భావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం.

మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.